www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 3 మే 2024 8 పేజీలు

వైఎస్ఆర్

అన్నమయ్య

కడప ప్రజాగళం సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

'రిమ్స్'ను అంతర్జాతీయ సంస్థగా

తీర్చిదిద్దుతా

- మైనార్టీలను మరింత ఆదుకుంటాం
- రాయచోటి జిల్లా కేంద్రంగానే ఉంటుంది
- కడప, రాయచోటి సభల్లో టిడిపి అధినేత చంద్రబాబు

ప్రజలకు అభివాదం తెల్పుతున్న చంద్రబాబు, కడప రాయచోటి అభ్యర్థులు మాధవి, రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - కడప ప్రతినిధి/రాయచోటి

రిమ్స్‌ను జాతీయ సంస్థగా తీర్చిదిద్దుతామని టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. గురువారం రాత్రి అన్నమయ్య, రాయచోటి, కడప జిల్లా కేంద్రాల్లో నిర్వహించిన ప్రజాగళంసభలో ఆయన మాట్లాడుతూ మరాష్ట్రంలో 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు న్నారని, అటువంటి వారికి ఇసుక విధానం లోపబూయిష్టం కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే జూన్ నాలుగు నుంచి ఉచిత ఇసుక విధానం అమలు చేస్తామని తెలిపారు. తాను శంకుస్థాపన చేసిన ఉక్కు పరిశ్రమకు 2లో

ఉక్కు పరిశ్రమను

అటకెక్కించారు

మాట్లాడుతున్న పిసిసి అధ్యక్షులు, కడప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వైఎస్.షర్మిల

- శంకుస్థాపనల ప్రాజెక్టుగా మార్చేశారు
- ఆర్‌టిపిపిని ప్రయివేటు పరం చేస్తారు
- ఎన్నికల ప్రచారంలో పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల

ప్రజాశక్తి-పెద్దముడియం/జమ్మలమడుగు/ఎర్రగుంట్ల

కడప ఉక్కు పరిశ్రమను చంద్రబాబు, జగన్ మోహన్‌రెడ్డి అటకెక్కించారని పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల అన్నారు. గురువారం వైఎస్ఆర్ జిల్లా జమ్మలమడుగు నియో జవక ర్గంలోని పెద్దముడియం, జమ్మలమడుగు, ముద్దనూరు, ఎర్రగుంట్ల మండలాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన సభల్లో షర్మిల మాట్లాడుతూ వైఎస్ఆర్ ఉక్కు పరిశ్రమను కట్టాలని అనుకున్నారని, ఆయన మరణం తర్వాత అటకెక్కిందన్నారు. చంద్రబాబు ఒక సారి శంకుస్థాపన చేస్తే జగన్ రెండు సార్లు శంకుస్థాపన చేశారని విమర్శించారు. కడప ఉక్కు పరిశ్రమను శంకుస్థాపన ప్రాజెక్ట్‌గా మార్చారన్నారు. కడప స్టీల్ ప్లాంట్ స్థాపన జరిగి ఉంటే ఎంతో మందికి ఉద్యోగాలు వచ్చేవని తెలిపారు. రాష్ట్రాన్ని 10 ఏళ్ల సర్వ నాశనం చేశారని చెప్పారు. ఆర్‌టిపిపిని కూడా ప్రయివేటీకరణ చేయాలని చూస్తు న్నారన్నారని, అదానీ, అంబాని లకు కట్టబెట్టాలని చూ స్తు న్నారని తెలి పారు. కేంద్రంలో బిజెపి మళ్ళీ అధికారంలో వస్తే ఆర్‌టిపిపిని మా యం చేస్తుందని చెప్పారు. రాష్ట్రంలో చంద్రబాబు, జగన్ అధికారంలో వచ్చినా ఇదే పరిస్థితి ఏర్ప డు తుందన్నారు. జాతీయ సంపదను 2లో

చిన్నారిని ముద్దాడుతున్న షర్మిల

ఏడి 'పింఛన్'

- పింఛను కోసం వృద్ధుల అగచాట్లు
- బ్యాంకుల వద్ద పడిగాపులు
- మండే ఎండలో పాట్లు
- ఏ బ్యాంకు ఖాతాలో పడిందో తెయక అవస్థలు
- అధికారులను ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్న వైనం
- అయోమయంలో పింఛనుదారులు

ప్రజాశక్తి- జమ్మలమడుగు రూరల్/ మైదుకూరు/ దువ్వూరు

ఎన్నికల కోడ్ పెన్షన్ దారులకు అనేక ఇబ్బందులు తెచ్చిపెట్టింది. ఏప్రిల్‌లో ప్రభుత్వమే సచివాలయ, పంచాయతీ కార్య దర్శులతో పంపిణీ చేసింది. ఈ నెలలో నేరుగా పింఛనుదారుల ఖాతాలో వేయ డంతో వృద్ధులు, వికలాంగులు, వితం తవులు నానా అవస్థలు పడు తున్నారు. ఎండలు ముదిరిన నేపథ్యంలో వృద్ధు లు, వికలాంగులు బ్యాం కుల వద్ద ఎండలో పింఛన్ కోసం క్యూకట్టాల్సిన దుస్థితి నెలకొంది. బ్యాంకు అకౌంట్ ఉన్న పింఛన్ దారులకు నేరుగా ప్రభుత్వం పంచాయితీ రాజ్ శాఖ ద్వారా బ్యాంక్‌కు బదలాయించారు. అకౌంట్ లేని 2లో

ఉదయం నుంచి బ్యాంకు వద్ద పడిగాపులు

పెన్షన్ డబ్బుల కోసం ఉద యం నుంచి బ్యాంకు వద్ద వేచి ఉన్నాను. మధ్యాహ్నం ఒకటిన్నర అయినా కూడా నాకు పెన్షన్ డ బ్బులు రాలేదు. బ్యాంకు దగ్గర రద్దీగా ఉన్నారు. ఇంటిదగ్గర పెన్షన్ ఇస్తే బాగుంటుంది.

- లక్ష్మమ్మ, వృద్ధురాలు, మైదుకూరు.

జమ్మలమడుగు : బ్యాంకుల వద్ద పడిగాపులు కాస్తున్న వృద్ధులు, విభిన్నప్రతిభావంతులు

ప్రజాశక్తి

ఉక్కు పరిశ్రమను..

(మొదటిపేజీ తరువాయి) కొల్లగొట్టాలని చూస్తున్నారని విమర్శించారు. థర్మల్ ప్లాంట్‌లో 2 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులు ఉన్నారని తెలిపారు. 5 ఏళ్ల క్రితం జగన్ పాదయాత్ర కొచ్చారు, ప్రభుత్వం వచ్చాక అందరినీ పర్మినెంట్ చేస్తానని, తొలి సంతకం ఇదే అవుతుందని చెప్పారని, ఇచ్చిన హామీ మరిచారని పేర్కొన్నారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యలు వింటుంటే కన్నీళ్లు వస్తున్నాయని తెలిపారు. 7, 8 వేల జీతంతో బతుకు తున్నామని కార్మికులు చెబుతున్నారన్నారు. బయట నుంచి తీసుకు వచ్చి ఇక్కడ రెగ్యులర్ ఉద్యోగాలు ఇస్తున్నారట, ఇది అన్యాయం కాదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ గెలిపిస్తే రాష్ట్రానికి మంచి జరుగుతుందని తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ లభించడమే కాక రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు.

సిపిఎం వైఎస్ఆర్ జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రానికి ద్రోహం చేసిన నరేంద్ర మోడీనిముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎందుకు ప్రశ్నించరని అన్నారు రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకపోయినా, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకపోయినా మోడీని మాత్రం జగన్, చంద్రబాబులు ప్రశ్నించరన్నారు. రాష్ట్రానికి స్టీల్ ప్లాంట్ రావాలంటే 25కు 25 ఎంపీ స్థానాలను ఇవ్వాలని అడిగితే ప్రజలు 22 ఎంపీ స్థానాలు ఇచ్చిన ప్రయోజనం లేదన్నారు. కార్యక్రమంలో జమ్మలమడుగు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాముల బ్రహ్మానందరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పరిశీలకులు ప్రసాద్, నాయకులు వెంకటస్వామి, మర్రిప్రకాశం, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బెల్లం మనోహర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్, సిపిఎం జమ్మలమడుగు పట్టణ కార్యదర్శి గోపాల్‌దాస్ యేసుదాసు, సభ్యులు దాసరి విజయ్, వినయ్, కాంగ్రెస్ జిల్లా మీడియా కో-ఆర్డినేటర్ భూతమాపురం వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

రిమ్స్‌ను ..

(మొదటిపేజీ తరువాయి) మరోసారి శంకుస్థాపన చేసి ఎందుకు నిర్మించలేదో చెప్పాలని నిలదీశారు. ఇడుపులపాయలో 350 ఎకరాలు, లేపాక్షిలో 10 వేల ఎకరాలు, గుంటూరులో 27 వేల ఎకరాలు, బ్రహ్మణిలో 10 వేల ఎకరాలను కొట్టేశారన్నారు. దీంతోపాటు అన్నమయ్య, చిత్తూరు జిల్లాల రింగు రోడ్ల సమీపంలో, రాయచోటి డ్రెయినేజీ పనుల పేరుతో రూ.200 కోట్లు చొప్పున స్వాహా చేశారని ఆరోపించారు? రాష్ట్రంలో ముస్లిముల సంరక్షణకు పెద్దపీట వేస్తామని తెలిపారు. సంక్షేమ పథకాలతోపాటు ఉచిత స్థలం, ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. కడప హౌజ్‌హౌస్‌ను 90 శాతం పూర్తి చేశామని, మైనార్టీ మంత్రిగా ఉన్న కడప ఎమ్మెల్యే 10 శాతం పనులను ఎందుకు చేపట్టలేకపోయారని నిలదీశారు. సైకో జగన్ పాలన వల్లే ఆంధ్ర అనాథగా మారిందన్నారు. పరిశ్రమలు పారిపోతున్నాయని చెపాపరు. నవరత్నాల పేరుతో నవ మోసాలకు పాల్పడుతున్న వైనాన్ని ఏకరువు పెట్టారు. వైసిపి ఎంపీ పి.మిధున్‌రెడ్డి పార్లమెంట్‌లో ఎన్ఆర్‌సి, సిఎఎ చట్టాలపై ఓటు వేసిన ఘనత వహించారన్నారు. రాయచోటి జిల్లా కేంద్రంగానే ఉండదనే అపోహ లను నమ్మరాదని చెప్పారు. రాయచోటిలో ప్రసూతి కేంద్రాన్ని ఏర్పా టు చేస్తానని, విదేవీ విద్య పథకాన్ని పునరుద్ధరిస్తామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వెలిగల్లు, శ్రీనివాసపురం, ఝరికోన రిజ ర్వాయర్లు పూర్తి చేస్తామన్నారు. చిన్నమండెంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేసి. పాలిటెక్నికల్ కళాశాలను పునరుద్ధరిస్తామని తెలిపారు. చిత్తూరు రోడ్డులో రింగ్ రోడ్డులో శ్రీకాంత్‌రెడ్డి రూ.200 కోట్లు భూములు కబ్జా చేశారన్నారు. కడప జిల్లాలో ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టు కింద ఒక్క ఎకరానికీ నీళ్లు ఇవ్వలేని వైఎస్ జగన్ కడప, రాయలసీమ ద్రోహిగా నిలిచా డన్నారు. కడప జిల్లాకు పరిశ్రమలు వెల్లువెత్తిస్తామని చెప్పారు. ఆయా చోట్ల నిర్వహించిన ప్రజాగళం సభల్లో మాజీ ముఖ్యమంత్రిమ కిరణ్‌కుమార్‌రెడ్డి, రాయచోటి అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, కడప ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్.మాధవి, ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డి మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, రాజపేట పార్లమెంట్ అధ్యక్షులు చమ్మర్తి జగన్మోహన్‌రాజు, పుంగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.



రోడ్‌షోలో చంద్రబాబుతో కలిసి అభివాదం తెలుపుతున్న కడప అసెంబ్లీ, ఎంపీ అభ్యర్థులు మాధవి, భూపేష్‌రెడ్డి

ఉపాధ్యాయ ఉద్యమానికి మార్గదర్శకులు 'దాచూరి'

ప్రజాశక్తి-కడప అర్బన్

ఉపాధ్యాయ ఉద్యమానికి మార్గదర్శకులు దాచూరి రామిరెడ్డి అని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజ పేర్కొన్నారు. గురువారం ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కడప జిల్లా శాఖ కార్యాలయంలో దాచూరి రామిరెడ్డి 8వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ దాచూరి తన జీవితాన్ని జీతాన్ని యుటిఎఫ్ ఉద్యమానికి అంకితం చేశారని ఆయన తెలిపారు. యుటిఎఫ్ ఉద్యమం రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించటంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఉపాధ్యాయులు ప్రస్తుతం అను భవిస్తున్న అనేక రాయితీలను సాధించటంలో ముందు బాగాన ఉన్నారు. నీతి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనమని చెప్పారు. సుశిక్షితులైన కార్యకర్తలను తయారు చేయడంలోనూ, గుర్తించడంలోనూ ముందుచూపుతో ఉండేవారని పేర్కొన్నారు. ఆయన ఉపాధ్యాయ ఉద్యమ నాయకులకు మార్గదర్శకుడుగా ఉంటూ అధ్యయనం అధ్యాయనం సామాజిక స్పృహతో పని చేయాలని కార్యకర్తలకు ఉద్బోధించేవారని తెలిపారు. ఉపాధ్యాయ లోకానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివిగా కొనియాడారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అజాజ్ అహ్మద్, శివ శంకర్, బాబు, శ్రీనివాసులురెడ్డి, అబ్దుల్ గని పాల్గొన్నారు.

అనాథ ఆశ్రమాల్లో అన్నదానం

ప్రజాశక్తి -కడప అర్బన్

బీచు నాగేశ్వరరెడ్డి 7వ వర్ధంతి సందర్భంగా బిఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం అనాథ ఆశ్రమాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. బీచు నాగేశ్వర రెడ్డి కుమారుడు బీచు నరేష్ కుమార్ రెడ్డి, సతీమణి, అక్కయ్య, కోడలు, మనవడు బీచు ధన్విత్ కుమార్ రెడ్డి, మనవరాలు కియాన్షి అన్నదానం చేశారు. నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం సమీపంలో గల ప్రేమాలయ నిరాశ్రయుల వసతి గృహం, ఆదరణ నిరాశ్రయుల వసతి గృహం, ఇందిరానగర్ లోని పద్మావతి వెంకటేశ్వర ఓల్డేజ్ హోమ్ జెఎస్ఒఎస్ పిల్లల అనాథ శరణాలయం, ఎద్దుల పెద్ద శేషమ్మ అనాధ ఆశ్రమం, అమ్మ ఒడి, ఆనంద నిలయం, ఆజాద్ నగర్ లోని బృందా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు, పిల్లలకు అనాధాలకు, నిరాశ్రయులకు, పలు కూడళ్లలో ఆదరణ లేని నిరుపేదలకు, వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్ని దానాల్లో కంటే అన్నదానం మిన్న అని భావిస్తూ బిఎన్ఆర్ ఫౌండేషన్ వాలంటీర్ల సహకారంతో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో కొనసాగిస్తామని చెప్పారు. కార్యక్రమంలో బీచు శివనాగి రెడ్డి, చేతన్ రెడ్డి, హిమ శివ శంకర్ రెడ్డి, బిఎన్ఆర్ ఫౌండేషన్ వాలంటీర్లు వై.హరి నారాయణరావు, ఎం. శ్రీనివాసులు రెడ్డి, వి.సుబ్బరాయుడు, సి. రాజశేఖర్, ఆర్.హరిబాబు, వినీల్, పి.రామకోటి రెడ్డి పాల్గొన్నారు.

వైవీయూ డిగ్రీ పరీక్షల ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయ అనుబంధ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న సెమిస్టర్ పరీక్షలను ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం వైవీయూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ ఎన్. ఈశ్వర్‌రెడ్డితో కలిసి వీరబల్లె, సుండుపల్లె డిగ్రీ కళాశాలను తనిఖీ చేశారు. విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించారు. విద్యార్థుల వసతులను గమనించారు. ప్రతి కేంద్రంలో విద్యార్థులు సౌకర్యవంతంగా పరీక్షలు రాసుకునేలా చూడాలని కళాశాల యాజమాన్యాలకు ఆదేశాలిచ్చారు. కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అబ్జర్వర్లు హైపవర్ కమిటీ సభ్యులు తనిఖీలు నిర్వహించారు.

రిమ్స్‌లో బేసిక్ కోర్సు ప్రారంభం

ప్రజాశక్తి-కడప సిటీ

కడప రిమ్స్ ప్రభుత్వ వైద్య కళాశాలలో సిఎంసి వేలూరు ఆధ్వర్యంలో 30 మంది వైద్యులకు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లకు బేసిక్ కోర్సు ఏర్పాటు చేశారు. గురువారం వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఎ. సురేఖ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కోర్సు మూడు రోజులపాటు నిర్వహిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి.శారద, డాక్టర్ బి.నాగ శ్రీలత, హెడ్ ఆఫ్ ద డిపార్ట్‌మెంట్ మైక్రోబయాలజీ, డాక్టర్ సి.వి రవికుమార్, కో- ఆర్డినేటర్, ఎన్ఎంసి అబ్జర్వర్ డాక్టర్ కె.సుజాత పాల్గొన్నారు.

జ్యోతిప్రజ్వలన చేసి కోర్సును ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్

ఏడి'పింఛన్'..

(మొదటిపేజీ తరువాయి) వారికి నేరుగా ఇంటివద్దకు వచ్చి సచివాలయం ఉద్యోగులు ఇస్తున్నారు. ఇప్పుడు వచ్చిన కొత్త చిక్కు ఏమిటంటే అకౌంట్‌లో పింఛన్ డబ్బులు వేయడం వల్ల వృద్ధులు, వికలాంగులు, వితంతువులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన వారు పింఛన్ డబ్బుల కోసం పట్టణంలోని బ్యాంకుల వద్దకు ఆటోలు, బస్సులలో ఛార్జీలు పెట్టుకుని వస్తున్నారు. సరాసరి రూ. 50 నుంచి రూ. 100 ఇచ్చి పోగొట్టు కుంటున్నారు. గ్రామాలలో రూ. వెయ్యి, రూ.10 చొప్పున రూ.30 కమీషన్ తీసుకుంటున్నట్లు సమాచారం. గత నెల మాదిరే పింఛన్ ఇంటి వద్ద వచ్చి ఇస్తే ఈ కష్టలు పడేవారం కామని పింఛన్‌దారులు వాపోతున్నారు. బ్యాంకుల వద్ద కనీసం కూర్చోవడానికి స్థలం లేక ఎండకు రోడ్డు వెంబడి నీడ ఉన్నచోట తలదాచుకున్న పరిస్థితి ఏర్పడింది. వచ్చే నెల అయినా సచివాలయం వద్దనే పింఛన్ ఇస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. .

మైదుకూరు : సామాజిక భద్రత పెన్షన్ల దారులకు మే నెల పెన్షన్ డబ్బులను ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ంనేరుగా పెన్షన్ దారుల అకౌంట్లకు జమ చేసింది. మైదుకూరు పట్టణంలో గురువారం కూడా బ్యాంకుల వద్ద పెన్షన్ దారులు డబ్బుల కోసం పడిగాపులు కాశారు. తమకు ఏ అకౌంట్‌లో పడిందో కూడా తెలియకపోవడంతో ఆందోళనకు గురయ్యారు. ఒక బ్యాంకుకు వెళితే ఇక్కడ పడలేదని, ఎక్కడ పడింది అని బ్యాంకు వారిని అడగ తమకు తెలియదంటూ సమాధానం ఇచ్చారని పెన్షన్ దారులు వాపోయారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కూడా బ్యాంకుల వద్ద నిరీక్షణ చేశారు. ఇదిలా ఉంటే పెన్షన్ దారులు అందరికీ కూడా రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ డబ్బులను జమ చేయలేదు. కేవలం కొందరికి మాత్రమే జమ చేశారు. అకౌంట్‌లలో జమ కాని పెన్షన్ దారులు బ్యాంకుల వద్దకు వెళ్లి నిరాశ చెందారు.

దువ్వూరు : ఎస్‌బిఐ వద్ద పింఛను కోసం వృద్ధుల అవస్థలు

దువ్వూరు : మండలంలోని పింఛన్ దారులకు పూర్తి స్థాయిలో పింఛన్లు అందడం లేదు. కొంతమందికి మాత్రమే బ్యాంకులో జమయింది. మరికొందరికి ఇంటి దగ్గరికి వచ్చి పింఛన్ ఇస్తారని బ్యాంకు అధికారులు సమాధానమిస్తున్నారు. మరికొందరికి 'మీ ఖాతాలో నగదు జమ అయింది.. ఖాతా హోల్డ్‌లో ఉంది.. రేపు రండి' అని సిబ్బంది చెబుతున్నారు. మండే ఎండలో వ్యవయ ప్రయాసాలకోర్చి బ్యాంకుల చుట్టూ తిరుగుతుంటే అధికారులు రేపు రండి అనడం ఏమిటని వృద్ధులు ప్రశ్నిస్తున్నారు. సచివాలయానికి వెళ్తే మీ బ్యాంకు ఖాతాలో డబ్బులు పడ్డాయి చెక్ చేసుకోండి సిబ్బంది చెబుతున్నారు. తీరా బ్యాంకుకు వెళ్లి చెక్ చేసుకుంటూ మీ ఖాతాలో డబ్బులు పడలేదని అధికారులు చెప్పడంతో ఏమి చేయలేని స్థితిలో పింఛన్‌దారులు అయోమయ స్థితిలో ఉన్నారు.

పెన్షన్ డబ్బులు ఎక్కడ పడ్డాయో తెలియదు



నా పెన్షన్ డబ్బులు ఏ బ్యాంకులో పడ్డాయో తెలియదు. నాకు బ్యాంక్ అకౌంట్ కూడా లేదు. నేనిప్పుడు ఎవరిని అడగాలో కూడా అర్థం కావడం లేదు. సచివాలయం వద్దకు వెళ్తే ఒక చీటీలో ఏదో రాయించారు. నేను చాపాడు మండలం నుంచి మైదుకూరు స్టేట్ బ్యాంక్ కు వచ్చాను. **- రహంతూ సహబ్, అన్నవరం, చాపాడు**

దరఖాస్తుల ఆహ్వానం

కడప అర్బన్ : జిల్లా కోర్టుతో పాటు, జిల్లా 4వ అదనపు కోర్టు కార్యాలయాల్లో ఎగ్జిక్యూటివ్ ఆఫీస్ టేబుల్, సోఫా సెట్ సరఫరా నిమిత్తం ఆసక్తి గల సరఫరా దారుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. శ్రీదేవి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫర్నిచర్ సప్లయ్ రంగంలో అర్హతలు, అనుభవం కలిగిన వారు ఈనెల 10, సాయంత్రం 5 గంటల లోపు తమ దరఖాస్తుల సీల్డు కొటేషన్లను జిల్లా ప్రధాన న్యాయమూర్తి, కడప వారి కార్యాలయంలో నేరుగా, ఈ.మెయిల్ djcud@nic.in ద్వారా గాని సమర్పించవచ్చని తెలిపారు. టెండరు నిర్వహణ ప్రక్రియ నిబంధనలు, షరతులకు లోబడి ఉంటుందని పేర్కొన్నారు.

అమీర్‌బాబుకు అభినందనలు

కడప అర్బన్ : టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వి.ఎస్.అమీర్ బాబును నియమించారు. ఈ సందర్భంగా పద్మశాలీ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మాసా కోదండ రామ్ అభినం దించారు. గురువారం ఆయన స్వగృహానికి వెళ్లి బొకే అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రామయ్య, కరీముల్లా పాల్గొన్నారు.

వైసిపిని గద్దె దించుతాం

కడప అర్బన్ : మాదిగలను రాజకీయంగా విస్మరించిన వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించుతామని ఎంఆర్‌పిఎస్ఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుంగ సంజయ్ మాదిగ పేర్కొన్నారు. గురువారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పర్యటనల భాగంగా కడపకు వచ్చినట్లు తెలిపారు. వైసిపి మాదిగలకు చేసింది ఏమీ లేదని చెప్పారు. చంద్రబాబు నాయుడును బల పరుస్తున్నామని పేర్కొన్నారు. సమావేశంలో ఎంఆర్‌పిఎస్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎదురూరు బాబు మాదిగ, రాష్ట్ర కార్యదర్శి ఓబుళపతి మాదిగ, కడప జిల్లా అధ్యక్షుడు కొట్టం సుబ్బారావు మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ మాదిగ, నగర అధ్యక్షులు విశ్వ మాదిగ పాల్గొన్నారు.

వైవీయూ బిఇడి, ఎంఇడి సెమిస్టర్ ఫలితాలు విడుదల

కడప అర్బన్ : యోగి వేమన విశ్వవిద్యాలయం బిఇడి, ఎంఇడి 3వ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను విశ్వవిద్యాలయ విసి ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి. వెంకట సుబ్బయ్య, విశ్వవిద్యాలయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య ఎన్. ఈశ్వర్‌రెడ్డితో కలిసి తన ఛాంబర్‌లో గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా విసి ఫలితాలను విశ్లేషిస్తూ ఫిబ్రవరిలో జరిగిన బిఇడి 3వ సెమిస్టర్ పరీక్షలకు 2,485 విద్యార్థులకు గాను 2,322 మంది హాజరయ్యారని అందులో 1,964 (84.58 శాతం)మంది ఉతీర్ణత సాధించారని తెలిపారు. ఎంఇడి మూడో సెమిస్టర్ పరీక్షలకు 64 మంది పరీ క్షలు రాయిగా 55(85.94 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారని వివరించారు. ఫలితాల విడుదల కార్యక్రమంలో సహాయ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ గంగయ్య, డీన్ పాల్గొన్నారు.

జిల్లా కార్యదర్శిగా వెంకటేశ్వరరెడ్డి నియామకం

ప్రజాశక్తి - కడప అర్బన్

వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శిగా వెంకటేశ్వర రెడ్డిని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు చిన్న సుబ్బయ్య తెలిపారు. గురువారం వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్ ల నిర్వహించిన సమావేశంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ వికలాంగుల హక్కుల కోసం కృషి చేస్తారని పేర్కొన్నారు.

పోటాపోటీగా పార్టీల ప్రచారాలు

పూర్వ జడ్జి రామకృష్ణ ఇంటిపై దాడి సోదరుడి పనే

- వివరాలు వెల్లడించిన పోలీసులు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

స్థానిక బి.కొత్తకోటలో నివాస ముంటున్న పూర్వ జడ్జి సంకు రామకృష్ణ తన ఇంటి వద్ద మంగళవారం ఒక వ్యక్తి వచ్చి గొడవ చేసి, తన ఇంటి కిటికీలు, కారు అద్దాలు పగలగొట్టారని ఫిర్యాదు చేశారని సిఐ సూర్య నారాయణ తెలిపారు. ఫిర్యాదుపై కేసు నమో దు చేసినట్లు తెలిపారు. సస్పెండ్ జడ్జి రామ క్రిష్ణకు అతని సోదరుడు రామచంద్రకు భూ వివాదం ఉందని తెలిపారు. భూ విషయాన్ని చర్చించేందుకు రామచంద్ర తన అన్న ఇంటి దగ్గరకు వెళ్లి అన్నను పిలవగా బయటకు రాక పోవడంతో ఒక కట్టె తీసుకొని గేటుని, కిటికీ లను ధ్వంసం చేశారని అన్నారు. రామ చంద్ర పైన ఏడు కేసులు ఉన్నాయని, రౌడీషీట్ విచా రణలో ఉందని తెలిపారు. ఈ ఘట నపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గుర్తుతెలియని చిన్నారి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - వల్లూరు

కడప-తాడిపత్రి జాతీయ రహ దారి పక్కన ఉన్న గోటూరు వంకలో గురు వారం గుర్తుతెలియని చిన్నారి(4) మృత దేహం లభ్యమైందని ఎస్ఐ వెంకటరమణ తెలిపారు. గోటూరు వంకలో కొందరు పశువుల మేపు కోవడానికి వెళితే.. వంక గట్టున మృతదేహం కనబడిందన్నారు. ఈ విషయాన్ని తమకు సమ చారామిచ్చారని ఎస్ఐ తెలిపారు. పోలీసులు సంఘటన స్థలా నికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారని తెలిపారు. అను మానా స్పదంగా ఉందని కేసు దర్యాప్తు చేస్తామన్నారు.

13న వేతనంతో కూడిన సెలవు : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

సార్వత్రిక ఎన్నికలు – 2024 కు సంబంధించి లోక్ సభ, శాసనసభ లకు ఈనెల 13న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో జిల్లాలో ప్రయివేట్ సంస్థలలో కార్మికులుగా పనిచేస్తున్న ఓటర్లకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని అన్నమయ్య జిల్లాలోని ప్రయివేట్ సంస్థలకు జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఆదేశాలు జారీ చేశారు.ప్రజా ప్రాతినిధ్య చట్టం -1951 సెక్షన్ 135(బి) ప్రకారం కార్మికులకు ఈ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లుగా ఆయన తెలిపారు.

11 మంది వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి-చిన్నమండెం

మండలంలోని దేవగుడిపల్లి గ్రామానికి చెందిన 11 మంది వాలంటీర్లు తమ ఉద్యోగాలకు గురువారం రాజీనామా చేసినట్లు స్థానిక చిన్నమండెం ఎంపిడిఒ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా సుప్రజ, నాగేంద్ర కుమారి, అరుణ కుమారి ,గంగా ప్రసాద్, యం.ఆంజనేయులు, హెచ్. ఆంజనే యులు, రమాదేవి, ప్రశాంతి, జగదీశ్వర్, మహేశ్వరి, రాధ11 మంది వేర్వేరుగా రాజీనామా పత్రాలను ఎంపిడిఒకు అందజేసినట్లు తెలిపారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

పుల్లంపేట : మండల పరిధిలోని కొత్తపేట పంచాయతీలో రైల్వే కోడూరు టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపానంద రెడ్డి కోడలు ముక్కా శిరీషరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ , మేనిఫెస్టో పై ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం జరగాలంటే టిడిపి ప్రభుత్వం రావాలని పేర్కొన్నారు. చంద్రబాబు నాయు డును ముఖ్యమంత్రిగా చేసుకున్నప్పుడే రాష్ట్రా నికి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కార్య క్రమంలో మండల అధ్యక్షుడు ఆర్ సుధాకర్ నాయుడు, ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, జనసేన నాయకులు పసుపులేటి వెంకటరమణ పాల్గొన్నారు.

శ్రీకాంత్‌రెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న గ్రామస్తులు

సంక్షేమ పాలన జగన్‌తోనే సాధ్యం :'గడికోట'

ప్రజాశక్తి-రాయచోటి

సంక్షేమ పాలన సిఎం జగన్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం సంబేపల్లె మండలంలోని వడ్డెపల్లె, మూడిండ్ల పల్లె,బిసి కాలనీ, కొండా వాడ్లపల్లె, నారాయణరెడ్డి గారిపల్లెలలో ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలకు మరింత సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందాలంటే మరోమారు సిఎం జగన్ మోహన్‌రెడ్డిని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపిపి ఆవుల నాగశ్రీలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ దశరథరామిరెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ సేర్ వెంకట్రామిరెడ్డి, బిసి సెల్ నియోజక వర్గ కన్వీనర్ నాగరాజు యాదవ్, ఎంపిటిసి రాజకుమారి, వసంత శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎంపిపి బరుగు రెడ్డెన్న, ఆవుల మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

అరాచక పాలనకు చరమగీతం పాడుదాం

రాజంపేట అర్బన్: రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న రాక్షస పాలనను తరిమికొడదామని టిడిపి ఎస్సి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు తెలిపారు. గురువారం 22వ వార్డులో మందా శీను ఆధ్వర్యంలో టిడిపి అభ్యర్థి సుగవాసి బాల సుబ్రహ్మణ్యంకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మందా శీను మాట్లా డుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 26 ఎస్సి పథకాలు రద్దు చేశారని, దళితులపై దాడులు నిత్య కృత్యం అయ్యాయని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. రాష్ట్రానికి చంద్ర బాబు పాలన అవసరమని, రాజంపేట జిల్లా కేంద్రం కావాలన్నా, ఇక్కడ వైద్య కళాశాల ఏర్పాటు కావాలన్నా కూటమి అభ్యర్థి సుగ వాసి బాల సుబ్రహ్మణ్యంను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు డిఆర్ఎల్ మణి, క్లస్టర్ ఇన్‌ఛార్జి రెడ్డెయ్య నాయుడు, గుగ్గిళ్ల చంద్రమౌళి పాల్గొన్నారు.

రామసముద్రం : రామసముద్రం పంచాయతీలోని , గాజుల నగరం, బిసి కాలనీ, ఊటుగొళ్లపల్లి, గుంతలపేట గ్రామంలో రామసముద్రం సర్పంచ్ జి.కవితమ్మ, విజయ్‌గౌడ్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లా డుతూ టిడిపి విడుదల చేసిన మేనిఫెస్టోలో ఆరు గ్యారెంటీ లపై మహిళలకు, వృద్ధులకు, రైతులకు, నిరుద్యో గులకు అవగాహన కల్పించారు.

అభివృద్ధి కోసం ఆదరించండి

నిమ్మనపల్లె : మదనపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషాను ఆదరించాలని ఆయన తనయుడు జునైద్ అక్బరి తెలిపారు. టిడిపి మండల అధ్యక్షులు పుర్రా వెంకటరమణ, మాజీ మండల అధ్యక్షులు రాజన్న ఆధ్వర్యంలో కొండయ్యగారిపల్లె పంచాయతీ వెంకోజిగారిపల్లెలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే అభివృద్ధి దిశగా పరుగులు పెడుతుందని అన్నారు.వైసిపి ప్రభుత్వంలో దోచుకో వడం తప్ప అభివృద్ధి ఎక్కడ కనిపించలేదని అన్నారు. కార్యక్ర మంలో జిల్లా మాజీ కో-ఆప్షన్ సభ్యులు సుధాకర్ రావు, తెలుగు యువత మండలాధ్యక్షులు చిన్నబాబు, మాజీ సర్పంచ్‌లు రమణ, మల్లప్ప, లక్ష్మన్న, శ్రీపతి, శంకర, విజయ్ పాల్గొన్నారు.

వైసిపిలో 30 కుటుంబాలు చేరిక

రాజంపేట అర్బన్ : స్థానిక పట్టణంలోని ఒకటవ వార్డు, 29వ వార్డుకు చెందిన 30 ముస్లిం కుటుంబాలు గురువారం ఉస్మాన్ నగర్‌లోని వైసిపి కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో వైసిపిలో చేరారు. పార్టీలో చేరిన షేక్ మస్తాన్‌వల్లి, ఇంతియాజ్, జిలానిబాషా, షేక్ జాబీం బాషా లకు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ సమావేశంలో వైసిపి రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆకేపాటి అనిల్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. పార్టీలో చేరిన ముస్లిం మైనార్టీ నాయ కులు షేక్ మస్తాన్‌వల్లి మాట్లాడుతూ సిఎం జగన్ ప్రకటించిన మేనిఫెస్టోకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రిరవి, వైసిపి యూత్ విభాగం నాయకులు పోలా సాయివైభవ్‌రెడ్డి, ప్రవీణ్ కుమార్‌రాజు, మండల కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్‌గౌస్‌బాషా, స్థానిక కౌన్సిలర్లు పెనగలపాటి పెంచలయ్య నాయుడు, షేక్ న్యామతుల్లా, ఎస్.జి ఈనాయతుల్లా, షేక్ మునాఫ్, ఆరిఫ్ ఖలీల్ పాల్గొన్నారు.

ముస్లిములను ఆదుకుంటాం : టిడిపి

పీలేరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి టిడిపి, జనసేన, బిజెపి కూటమితోనే సాధ్యమని పీలేరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అగ్రహారం, కాకులారంపల్లె పంచాయతీల్లో జరిగిన బాబు ష్యూరిటీ-భవిషత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా పలు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి మేనిఫెస్టో ద్వారా ప్రవేశపెట్టనున్న వృద్ధాప్య పింఛన్ రూ.4 వేలు, ప్రత్యేక ప్రతిభావంతుల పింఛన్ రూ.6 వేలు, యువతకు నిరుద్యోగ భృతి రూ.3 వేలు, పాస్ బుక్ ఉన్న ప్రతి రైతుకు రూ.20 వేలు పథకాలకు మంచి స్పందన లభిస్తుందని తెలిపారు. ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డికి జనం ఓట్లేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో ఆయనకు మరో చాన్స్ ఇవ్వకుండా కూటమి పార్టీలకు అధికారం ఇవ్వడానికి కట్టుబడి ఉన్నారని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కోసం కూటమి అభ్యర్థులను గెలిపించు కోవాలని కోరారు. కార్యక్రమాల్లో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

టిడిపిలోకి మైనార్టీలు

రైల్వేకోడూరు : కోడూరు పట్టణంలోని ముస్లిం మైనారిటీలు దాదాపు 200 కుటుంబాలు టీడీపీ మైనారిటీ సీనియర్ నాయకులు బాబాసాహెబ్, తాజుద్దీన్ ఆధ్వర్యంలో టిడిపి ఇన్చార్జి ముక్క రూపానందరెడ్డి సమక్షంలో టిడిపి కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా రూపానందరెడ్డి మాట్లాడుతూ టిడిపి జనసేన అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోకు ఆకర్షితులై ముస్లిం మైనారిటీలు పార్టీలో చేరారని అన్నారు. రాబోయే ఎన్నికలలో జనసేన అభ్యర్థి ఆరవ శ్రీధర్ కు వారు సంపూర్ణ మద్దతు తెలిపారని ఆయన అన్నారు. మైనార్టీ నాయకులు బాబాసాహెబ్ మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా తాను టిడిపిలోనే ఉన్నానని చంద్రబాబు నాయుడు ముస్లిం మైనారిటీలకు తగిన న్యాయం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ మహిళా నాయకులు మెహతాజ్ బేగం, ఖాదర్బాషా, అబ్దుల్ రహీం, హబీబుల్లా, ముబారక్, మదార్ భాష, జమీర్, అస్మత్‌బాషా పాల్గొన్నారు.

అందరూ కలిసికట్టుగా పనిచేయాలి

నందలూరు: ఈనెల 13వ తేదీన జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి జెండా రెపరెపలాడాలని జడ్‌పిటిసి గడికోట వెంకట సుబ్బారెడ్డి పేర్కొన్నారు. గురువారంపార్టీ నాయకులతో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాధ్ రెడ్డికి అత్యధిక మెజార్టీ వచ్చేలా అందరం కలిసికట్టుగా సమన్వయంతో పనిచే యాలని అన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు సుభాన్, అజీజ్, అరిగెల సౌమిత్రి, సోమిశెట్టి ప్రభాకర్, పల్లె నాగ మోహన్, నడివీధి సుధాకర్, పల్లె గ్రీష్మంత్ రెడ్డి, ఆనాల మధు యాదవ్, అరిగె నాని, ఇబ్బు, నాగసుబ్బయ్య, పసుపులేటి ప్రతాప్, సోమిశెట్టి ప్రభాకర్, కొర్లకుంట సుధాకర్, కాకి చంద్ర, మోడపోతుల సుధాకర్, ముమ్మడి సుధా, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం : 'దాసరిపల్లి'

పెద్దమండ్యం : ఒక అవకాశం ఇచ్చి తంబళ్లపల్లి ఎమ్మెల్యే గా గెలిపిస్తే తంబళ్లపల్లి నియోజకవర్గం పారిశ్రామి కంగా, వ్యవసాయపరంగా, అన్నిరంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని, టీడీపీ జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి దాసరపల్లి జయచంద్ర రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మండలంలోని సి గొల్లపల్లి, కోటకాడపల్లి, వెలిగల్లు, పంచాయతీ లోపర్యటించారు. ఈ సందర్భంగా తంబాలపల్లి నియోజకవర్గం లో పారి శ్రామంగా ఏర్పాటు చేసి, నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తానని, హెచ్ఎన్ఎస్ ఎస్ కాలవ ద్వారా చెరువులకు, కుంటలకునీరు వచ్చే ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీడ్ మల్లికార్జున నాయుడు,చల్లపల్లి భాస్కర్ రెడ్డి, శంకర్‌రెడ్డి, రాజంపేట బిసి సెల్ అధ్యక్షుడు సురేంద్రయాదవ్, మాజీ జిల్లా ఉప అధ్యక్షుడు విశ్వనాథ్ రెడ్డి సర్పంచ్ నటరాజ నాయిక్, టిడిపి నాయకులుబుసిరెడ్డి నాగేశ్వరరావురెడ్డి, గంగాధర్, తుమ్మల మహేష్, మాజీ సర్పంచ్ రఘునాథ్ యాదవ్,రఘురామ్ రెడ్డి,సోమశేఖర్ రెడ్డి ,ఖలేష, ఒబులేసుజనసేన నాయకుడు అష్రాఫ్ పాల్గొన్నారు.

పొత్తుల పార్టీలను ఓడిద్దాం

కలికిరి : పొత్తుల పార్టీలను ఓడించాలని వైసిపి బిసి నాయకుడు మల్లికార్జున అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొత్తులు లేకుండా పోటీ చేయలేని పార్టీ ఒకరిది, పొత్తు కోసమే పుట్టిన పార్టీ మరొకరిదని విమర్శించారు. వీరి విధి విధానాలు ఏంటో వీరి సిద్ధాంతాలు ఏమిటో ఎవరికి అర్థం కాదని, ఇద్దరూ పరాన్న జీవులేనని విమర్శించారు. 2004,2009 ఎన్నికలలో పొత్తులతోనే ఓడిపోయిన బాబు ఏ పార్టీ గాని 175 కు 175 అసెంబ్లీ స్థానాల్లోఅభ్యర్థులను పెట్టలేక వైసిపిని ఒంటరిగా ఎదుర్కోలేమని అందరూ కలిసికట్టుగా వస్తున్నారని అన్నారు. విపక్షాలు దిక్కుమాలిన రాజకీయాలు చేస్తున్నాయని, దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయలేనని సంక్షేమ పథకాలు సిఎం జగన్ అమలు చేశారని అన్నారు.

సంక్షేమ ప్రధాత జగన్ : ఎంపీ

నందలూరు:ప్రతి ఇంటికి సంక్షేమం అందించిన ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, ఎంపిపి మేడా విజయభాస్కర్ రెడ్డి, ఆకేపాటి అనిల్ కుమార్‌రెడ్డి, మేడ మధుసూదన్ రెడ్డిలు అన్నారు. నందలూరు గ్రామ పంచాయతీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమం అందించిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డిది అన్నారు. మహిళలకు అండగా నిలిచి మహిళా అభివృద్ధే లక్ష్యంగా పథకాల ద్వారా వారిని లక్షాధికారి చేసేందుకు సహకారం అందించింది వైసిపినేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్యం అందుబాటులోకి తెచ్చింది జగన్ మాత్రమేనని అన్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి గడికోట వెంకట సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు భూమన శివశంకర్ రెడ్డి, అరిగెల సౌమిత్రి, పల్లె నాగమోహన్, ఎంపీటీసీ సోమిశెట్టి సునీత, సోమిశెట్టి ప్రభాకర్, అరిగే మణి, అజీజ్, సుభాన్, హల్ మస్తాన్, ఉపసర్పంచ్ ఇబ్బు, పెను బాల నాగసుబ్బయ్య, అరిగే నాని, కాకిచంద్ర, బ్యాంకు నారాయణ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

బి.కొత్తకోట : తంబళ్లపల్లి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.గురువారం స్థానిక పోకంటివీధి నుండి పంచాయతి వీధి, జయశ్రీ కాలనీ, కరెంటు కాలనీ, బలిజవీధి, ఎస్‌సి కాలనీలలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అసెంబ్లీ అభ్యర్థి అయిన తనను, ఎంపీ అభ్యర్థి ఎంపీ మిథున్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు ఖలీల్ అహ్మద్, వైసిపి బి.కొత్తకోట టౌన్ కన్వీనర్ సి ఆర్ చిన్నికృష్ణ, ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ కంచి కల్యాణ్ కుమార్ రెడ్డి,హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు కంచి బలరాం రెడ్డి,వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి అయూబ్ బాషా, జివి రామకృష్ణ పాల్గొన్నారు.

ఇండియా వేదికతోనే అభివృద్ధి

లక్కిరెడ్డిపల్లి: ఇండియా వేదికతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరుగుతుందని రాయచోటి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్అల్లాబకాష్ పేర్కొన్నారు. లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షులు తుమ్మల వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఆయన నివాసంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ.400 కనీస వేతనం చేస్తామని, రైతులకు 2లక్షలు రుణమాఫీ చేసామని చెప్పారు. వరకు చేస్తామని ప్రత్యేకహోదా పది సంవత్సరాలు గ్యారెంటీ రాహుల్‌గాంధీ ప్రకటించారని, ఇల్లులేని వారి రూ.5లక్షలతో ఇల్లు నిర్మిస్తామని చెప్పారు.

మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అల్లాబకాష్

హోరాహోరీగా ప్రచారాలు



ప్రచారం చేస్తున్న ఎన్.తులసిరెడ్డి, ధృవకుమార్‌రెడ్డి

ప్రచారం చేస్తున్న ఎంపీ అవినాష్‌రెడ్డి సతీమణి సమత, నాయకులు

ప్రత్యేక హోదా కోసం గెలిపించండి : కాంగ్రెస్

ప్రజాశక్తి-వేంపల్లె

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా రావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పులివెందుల అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి ధృవకుమార్‌రెడ్డి కోరారు. స్థానిక బుడిది కుంట, గాజులపేట, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాల్లో గురువారం ఆయన పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి, కాంగ్రెస్ నేత నర్రెడ్డి రాజశేఖర్ రెడ్డితో కలిసి ప్రచారం చేశారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాంగ్రెస్ పార్టీనే అని, ఆ పార్టీని గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఇందిరమ్మ రాజ్యం మళ్లీ రావాలంటే హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో మంచి స్పందన ఉందన్నారు. ఎంపీగా పోటీ చేస్తున్న వైఎస్ షర్మిలను, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని ధృవకుమార్‌రెడ్డి అభ్యర్థించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సింగం రామకృష్ణారెడ్డి, బాలం సుబ్బరాయుడు, వేమా రాజా, వెంకటేష్, వినయ్, రవి, ఉత్తన్న, మదార్ పాల్గొన్నారు.

వైసిపి అభ్యర్థులకు ఓటేయండి

ప్రజాశక్తి-సింహాద్రిపురం

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండల ఎన్నికల ఇన్‌ఛార్జి గండ్లూరి వీరశివారెడ్డి కోరారు. గురువారం మండలంలోని కసునూరులో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరశివారెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. అర్హతగల ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాయన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, నాయకులు బ్రహ్మానందరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న టిడిపి అభ్యర్థి వరదరాజులరెడ్డి

33వ వార్డులో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

టిడిపి ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం స్థానిక మున్సిపల్ 33వ వార్డులో మాజీ కౌన్సిలర్ జిలాన్‌బాషా ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి కూటమి బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి ఇంటింటికి తిరిగారు. టిడిపి మేనిఫెస్టోలో పొందుపరిచిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. కడప టిడిపి ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వివిఎస్ ముక్తియార్, ఇవి సుధాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, చౌటపల్లి లక్ష్మిరెడ్డి, సుబ్బిరెడ్డి, ఖాదరాబాద్ వేణు, దస్తగిరి, తాటి శ్రీనివాసులు యాదవ్, గొల్లపూడి గోవిందమ్మ, వెంకటలక్ష్మి, సువర్ణ, పలువురు క్రియాశీలక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల ప్రభుత్వాన్ని ఆదరించండి

ప్రజాశక్తి-వేంపల్లె

సంక్షేమ పథకాలను ప్రతి ఏడాది నిరంతరంగా కొనసాగిస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సతీమణి సమత, వైసిపి మహిళ నేత సుమతి కోరారు. వేంపల్లెలోని బొడ్డు చావిడి, బిడ్డాల మిట్ట, గరుగువీధి, పాత బ్యాంకు వీధి, కాలేజీ రోడ్డులో ప్రాంతాల్లో గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం చేశారు. రెండు సార్లు ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్రఓబుల్ రెడ్డి, సతీష్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, ఎంపిపి లక్ష్మి గాయత్రి, సివిల్ సప్లయ్ డైరెక్టర్ షబ్బీర్ వలి, హజ్ హౌస్ డైరెక్టర్ మునీర్, చాను, సతీష్ తనయుడు తుషార్ నాగిరెడ్డి, షాదీఖానా కమిటీ అధ్యక్షుడు బిఎస్ షెక్షావలి, యూసుఫ్ జమిల్, రవిశంకర్ గౌడ్, మటన్ బాబా, హబిబుల్లా, కటిక చంద్ర శేఖర్, భారతి పాల్గొన్నారు.

ఆదరించి ఆశీర్వదించండి

ప్రజాశక్తి-చెన్నూరు

ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు కుల, మత వర్గ బేధాలు లేకుండా పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందించారని, మళ్లీ అవకాశం కల్పిస్తే రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడిన వారమవుతామని కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి ఉపాధి కూలీలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. గురువారం ఉదయం 6 గంటలకు ఆయన ఉపాధి పనులు చేసుకుంటున్న కూలీలను కలిసి ఓట్లు అడిగారు. చెన్నూరు మండలం ఉప్పరపల్లె, శివాలపల్లె, చెన్నూరు, ముండ్లపల్లె, రాచినాయ పల్లె, రామనపల్లి, కొండపేట, బలసింగనపల్లె, కోక్కరాయపల్లె పరిధిలోని ఉపాధి కూలీల వద్దకు వెళ్లి వారితో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయేది మళ్లీ జగన్ ప్రభుత్వమేనని ఎవరు ప్రతి ఒక్కరి సమస్యలకు పరిష్కారం మార్గం చూపుతానని ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు టిటిడి బోర్డు మెంబర్ మా సీమ బాబు, గుమ్మా రాజేంద్రప్రసాద్‌రెడ్డి, జడ్‌పిటిసి దిలీప్‌రెడ్డి, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, ఎంపిటిసి ఎర్ర సాని నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి నరసయ్య, నవనీశ్వర్ రెడ్డి, కొండారెడ్డి, ఓబుల్‌రెడ్డి, దుంప నాగిరెడ్డి, సర్పంచ్ తుంగ చంద్రశేఖర్ యాదవ్, భాస్కర్ రెడ్డి, రఘురాం రెడ్డి, సొంతం నారాయణరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వైసిపిలోకి అమీర్‌బాబు సోదరుడు

ప్రజాశక్తి -కడప అర్బన్

టిడిపి నాయకులు అమీర్ బాబు సోదరుడు నిస్సార్ అహమ్మద్ వైసిపిలో చేరారు. గురువారం ఆయన స్వగృహంలో కడప ఎంపీ అవినాష్ రెడ్డి, డిప్యూటీ సీఎం అంజాద్ బాషా కండువా వేసి వైసిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. టిడిపిలో మైనార్టీలకు సముచిత స్థానం లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అరాచకాలను సహించం : టిడిపి

ప్రజాశక్తి- కడప అర్బన్

వైసిపి అరాచకాలను, అన్యాయాలను సహించేది లేదని టిడిపి జిల్లా నాయకులు పేర్కొన్నారు. గురువారం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్ మాధవి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 44వ డివిజన్ బాలాజీ నగర్, సత్తార్ కాలనీలో ఇంటింటి ప్రచారాం చేశారు. చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టినటువంటి సూపర్ సిక్స్ పథకాలను అందరికీ వివరించారు. చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకుంటే మనకు అన్ని విధాలుగా మంచి ఉంటుందని పేర్కొన్నారు. మాధవి ప్రవేశపెట్టిన తన సొంత మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డిను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బండిబాబు, గోపిశెట్టి నాగరాజు, సత్య, టిడిపి కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

సార్వత్రిక సమరం

వారంతా పోటీకే పరిమితం

72 ఏళ్లలో ఎమ్మెల్యేలు కాలేని వారు 67 మంది - అత్యధిక మంది పులివెందుల్లోనే..

పుట్టా సుధాకర్‌యాదవ్



సుగవాసి బాలసుబ్రమణ్యం

ఎన్.డి. విజయజ్యోతి

రాంప్రసాద్‌రెడ్డి



పుత్తానరసింహారెడ్డి



చదిపిరాళ్ల నారాయణరెడ్డి

అజయ్‌బాబు



కసుపర్తి ఈశ్వరయ్య



ఎస్.వి. సతీష్‌రెడ్డి

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత అసెంబ్లీలోకి ఎమ్మెల్యేలుగా వెళ్లాలని ఆశించిన వారిలో చాలా మంది పోటీకే పరిమితమయ్యారు. జిల్లాలో 1952 నుంచి శాసనసభకు ఎన్నికలు జరుగుతున్నాయి. అప్పుడు బద్వేలు, రాజంపేట, కడప, రాయచోటి, కమలాపురం, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు నియోజకవర్గాలే ఉండేవి. 1955 సంవత్సరంలో పులివెందుల, మైదుకూరు, లక్కిరెడ్డిపల్లె నియోజకవర్గాలు ఏర్పాడ్డాయి. ఆ తర్వాత 1962లో రైల్వేకోడూరు నియోజకరవ్గం ఏర్పడింది. వైఎస్ఆర్ జిల్లాలో మొత్తం 11 నియోజకవర్గాలుగా ఉండేవి. పునర్విభజనలో 1955లో ఏర్పడిన లక్కిరెడ్డిపల్లెను 2009లో రద్దు చేసిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు జిల్లాలో శాసనసభకు పోటీ పడి అసెంబ్లీలోకి వెళ్లలేకపోయిన వారు 67 మంది ఉన్నారు. వారిలో కొందరు రెండు, మూడు, ఐదు మార్లు పోటీ చేసిన వారు కూడా ఉన్నారు. ఇలా రెండు మార్లు పోటీ చేసిన వారు ముగ్గురు, మూడు సార్లు పోటీ చేసిన వారు ఒకరు, ఐదు సార్లు పోటీ చేసిన వారు ఒకరు ఉండగా ఒక్కొక్క సారి బరిలో నిలిచిన వారు 58 మంది ఉన్నారు. ఇప్పుడు జిల్లాలో పది నియోజకవర్గాలే మిగిలాయి. 1952 నుంచి శాసనసభకు పోటీ పడి తర్వాత కనుమరుగైన వారు ఎవరని పరిశీలిస్తే... రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు పోటీ చేసి గెలవలేకపోయిన వారిలో 1972, 78లో వై.వి.సుబ్బయ్య స్వతంత్రంగా బరిలో నిలిచి ఓటమి పాలయ్యారు. 1989, 99లో కోటపాటి ధనుంజయ (కాంగ్రెస్), 2004లో వై.జయమ్మ (తెలుగుదేశం) పోటీ చేసి ఓడిపోయారు. 2009, 2012 (ఉ.ఎ.) 2014లో ఇక్కడ కొరముట్ల శ్రీనివాసులు (ఒక సారి కాంగ్రెస్, నాలుగు సార్లు వైసిపి తరపున పోటీ చేశారు)పై పోటీ చేసిన ఎన్.అజయ్‌బాబు, (తెలుగుదేశం), కె.ఈశ్వరయ్య (కాంగ్రెస్), ఓ.సుబ్బరామయ్య(తెలుగుదేశం), నరసింహప్రసాద్(తెలుగుదేశం) ఓడిపోయారు. అయితే ఇక్కడి నుంచి పి.వి.సుబ్బయ్య 1962, 67 సంవత్సరాల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. అయితే ఆయన 1952, 55 సంవత్సరాల్లో రాజంపేట ద్విసభ్య నియోజకవర్గంగా ఉన్నప్పుడు విజయం సాధించారు. రాజంపేటలో 1952లో ద్విసభ్య సభకు పోటీ చేసి వై.పెంచలయ్య ఓడిపోయారు. ఆయన ఎస్.సి.ఎఫ్ పార్టీ తరపున పోటీ చేశారు. ఇదే సంవత్సరం సోషలిస్ట్ తరపున పోటీ చేసిన బి.ఆర్.శెట్టి కూడా ఓడిపోయారు. 1955లో జరిగిన ద్విసభ్య సభకు పోటీ చేసిన సిపిఐ తరపున పోటీ చేసిన కె.సుబ్బన్న ఓటమిపాలయ్యారు. 1974లో జరిగిన ఉప ఎన్నికల్లో స్వతంత్రంగా బరిలో నిలిచిన పి.ఆర్.గుత్తా కూడా ఓడిపోయారు. రాయచోటిలో 1952లో సోషలిస్ట్ తరపున పోటీ చేసిన జి.ఆర్.నాయుడు, 1967లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన గొర్ల కొండారెడ్డి, 1983లో షేక్ షవరున్నీసా (కాంగ్రెస్), 1985లో షేక్ దాదాసాహెబ్ (తెలుగుదేశం), 2004లో మన్నంరెడ్డి శ్రీలత (కాంగ్రెస్) ఓడిపోయారు. 2012 ఉప ఎన్నికల్లో సుగవాసి బాలసుబ్రమణ్యం (తెలుగుదేశం), మండిపల్లెమ రాంప్రసాద్‌రెడ్డి (జై జమైక్యాంధ్ర) ఓడిపోయారు. లక్కిరెడ్డిపల్లెలో 1955లో సిపిఐ తరపున పోటీ చేసిన జి.పి.రెడ్డి, 1967లో స్వతంత్రంగా పోటీ చేసిన గలివీటి ముసల్‌రెడ్డి, 1972లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన ఆర్.జి.రెడ్డి, 1985లో కె.పి.సుబ్బారెడ్డి (కాంగ్రెస్) ఓడిపోయారు. కడపలో 1955లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన పి.టి.వి.రెడ్డి, 1967లో వి.వెంకటరమణారావు (స్వతంత్ర), 1972లో జె.వి.రెడ్డి (సిపిఐ), 1985లో ఎం.చంద్రశేఖర్‌రెడ్డి (ఇండిపెండెంట్), 1989లో ఎం.వి.వెంకటశివారెడ్డి (టిడిపి), 1999లో బండి హనుమంతు (కాంగ్రెస్) ఓడిపోయారు. 2014లో ఎస్.దుర్గాప్రసాద్ (తెలుగుదేశం) ఓడిపోయారు. 2019లో అమీర్‌బాబు (తెలుగుదేశం) ఓడిపోయారు. బద్వేలులో 1952లో బి.రామిరెడ్డి (కాంగ్రెస్), 1955లో రమణారెడ్డి (కాంగ్రెస్), 1962లో బి.ఆర్.చెల్లీ (కాంగ్రెస్), 1963లో జరిగిన ఉప ఎన్నికలో వి.వి.ఆర్.రావు (స్వతంత్ర), 1967లో పి.బాలారెడ్డి (ఇండిపెండెంట్) ఓడిపోయారు. 2009లో లక్కినేని చెన్నయ్య (తెలుగుదేశం), 2014లో ఎన్.డి.విజయజ్యోతి (టిడిపి), రాజశేఖర్ (టిడిపి) ఓడిపోయారు. మైదుకూరు నియోజకవర్గంలో 1962లో సిపిఐ తరపున పోటీ చేసిన పి.ఎల్.రెడ్డి, 1967లో గంగవరం రామిరెడ్డి (ఇండిపెండెంట్), 1978లో చిన్న నాగిరెడ్డి (జనతా) ఓడిపోయారు. 2014, 2019లో పి.సుధాకర్‌యాదవ్ (తెలుగుదేశం) ఓడిపోయారు. ఇక్కడి నుంచి 1955లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన వి.చిదానందం ఓడిపోగా, 1952లో బద్వేలులో పోటీ చేసి గెలుపొందారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో 1957లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసిన పి.వై.రెడ్డి ఓడిపోయారు. 1972లో సిపిఐ తరపున ఐ.ఎస్.రెడ్డి, 1978లో జి.పుల్లారెడ్డి (జనతా), 1983లో ఎన్.వి.రెడ్డి (ఇండిపెండెంట్), 1989లో గండ్లూరు కృష్ణారెడ్డి (టిడిపి), 1994లో కె.రామసుబ్బారెడ్డి (టిడిపి) ఓడిపోయారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో 1952, 55లో ఒక మారు కాంగ్రెస్, మరో సారి ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన టి.పుల్లారెడ్డి ఓటమిపాలయ్యారు. 1985లో ఇండిపెండెంట్‌గా బరిలో నిలిచిన కె.పి.చౌడప్ప, 1989లో ఎం.ఎం.విజయకుమార్ (కాంగ్రెస్), 1994, 99లో కాంగ్రెస్ తరపున పోటీ చేసిన సి.నారాయణరెడ్డి ఓడిపోయారు. కమలాపురంలో 1952లో కాంగ్రెస్ తరపున పోటీ చేసిన రామలింగారెడ్డి, 1978లో జనతా తరపున పోటీ చేసిన వి.రామిరెడ్డి, 2004లో కాంగ్రెస్, 2009, 2014, 2019లో టిడిపి తరపున పోటీ చేసిన పుత్తా నరసింహారెడ్డి ఓడిపోయారు. పులివెందుల నియోజకవర్గం నుంచి 1955లో సిపిఐ తరపున పోటీ చేసిన జి.ఎం.రెడ్డి, 1967లో అదే పార్టీ తరపున పోటీ చేసిన పి.వెంకటరెడ్డి, 1972లో ఎన్.ఎ.ఆర్.దేవిరెడ్డి (ఇండిపెండెంట్), 1978లో డి.నారాయణరెడ్డి (జనతా), 1983లో వై.బి.రెడ్డి, 1985లో డి.సదాశివరెడ్డి, 1989లో డి.జ్యోతిరెడ్డి, 1991లో ఉప ఎన్నికలో బాలస్వామిరెడ్డి, 1994లో సిరిగిరెడ్డి రామమునిరెడ్డి, 1999, 2004, 2009, 2014, 2019లో ఎస్.వి.సతీష్‌కుమార్‌రెడ్డి ఓడిపోయారు. 1983 నుంచి ఓడిపోయిన వారందరూ తెలుగుదేశం తరపున పోటీ చేసిన వారే. రామమునిరెడ్డి మాత్రం 1983లో కడప నుంచి పోటీ చేసి గెలుపొందారు. వీరందరిలో 2024 ఎన్నికల బరిలో నిలుస్తున్న వారిలో మైదుకూరు నుంచి పుట్టా సుధాకర్‌యాదవ్, బద్వేలు నుంచి ఎన్.డి.విజయజ్యోతి, రాయచోటి నుంచి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఉన్నారు.

వరుసగా ఎక్కువ సార్లు ఓడిపోయిన వారు

వరుసగా రెండు, మూడు సార్లు ఎన్నికల్లో పోటీ చేసి వారు ఐదు మంది ఉన్నారు. రైల్వేకోడూరు నుంచి 1962, 67లో పి.వి. సుబ్బయ్య, 1972, 78లో వై.వి.సుబ్బయ్య, 1989, 1999లో కోటపాటి ధనుంజయలు ఓడిపోయారు. వీరంతా ఇప్పుడు కనుమరుగయ్యారు. జమ్మలమడుగులో 1994, 99లో సి.నారాయణరెడ్డి కాంగ్రెస్ తరపున పోటీ చేసి ఓడిపోయారు. ఆయన కూడా బరిలో కనుమరుగయ్యారు. కమలాపురంలో 2004, 2009, 2014, 2019లో పోటీ చేసి ఓడిపోయిన పుత్తా నరసింహారెడ్డికి టికెట్ దక్కలేదు. ఆయన కుమారుడు ప్రస్తుతం టిడిపి నుంచి బరిలో ఉన్నారు. పులివెందుల నుంచి 1999, 2004, 2009, 2011, 2014, 2019 నుంచి తెలుగుదేశం తరపున పోటీ చేసిన ఎస్.వి.సతీష్‌కుమార్‌రెడ్డి ఓటమి పాలయ్యారు. ఆయన ఇప్పుడు వైసిపిలో చేరిపోయారు. పులివెందులలో 1978 నుంచి రెండు ఉప ఎన్నికలను కలుపుకుని 13 సార్లు జరిగిన ఎన్నికల్లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబం నుంచి అసెంబ్లీకి ఎన్నికవుతూ వస్తున్నారు.

- ప్రజాశక్తి - కడప డెస్క్

ఇవి తప్పని సరిగా పాటించాలి

ప్రజాశక్తి - కడప డెస్క్

2024 సార్వత్రిక ఎన్నికల కోడ్ మార్చి 16న అమల్లోకి వచ్చింది. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి అన్ని రాజకీయ పార్టీల నాయకులు, పోటీచేసే అభ్యర్థులు, ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు పాటించాల్సిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఇదే..

- ఎన్నికల ప్రవర్తన నియమావళి ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే అమలులోకి వస్తుంది.
- . రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ఉద్యోగులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పరిధిలోకి వస్తారు.
- మత, కుల, ప్రాంత, వర్గ, జాతి భేదాలు వంటి సున్నితమైన అంశాలతో ప్రచారం చేయరాదు.
- మతపరమైన ప్రార్థనా మందిరాలల్లో ప్రచారం చేయరాదు.
- ప్రజా జీవితానికి ఇబ్బంది కలిగేలా ఊరేగింపుతో వెళ్లరాదు.
- లౌడ్ స్పీకర్లను రాత్రి పది గంటల తరువాత ఉదయం ఆరు గంటలకు ముందు ఉపయోగించరాదు.
- అనుమతి ఉన్న వాహనాలలో మాత్రమే ప్రచారం చేయాలి. అనుమతి పత్రాన్ని వాహనం విండ్ స్క్రీన్ మీద అతికించాలి.
- వాహనంలో ఐదుగురు కంటే ఎక్కువ మంది ప్రయాణించరాదు.
- ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రచారం చేయరాదు. ప్రభుత్వ మైదానాలలో అనుమతి లేకుండా సభలు పెట్టరాదు.
- నామినేషన్ సమయంలో ఒక వాహనంలో మాత్రమే రావాల్సి ఉంటుంది. రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వంద మీటర్లలోపుగా వాహనాలు రావచ్చును.
- నామినేషన్ వేసేందుకు ఆర్ఓ కార్యాలయానికి ఐదుగురికి మాత్రమే అనుమతి ఉంది.
- ప్రయివేటు భవనములల్లో, మైదానాల్లో ప్రచారం చేయడానికి ఇంటి స్థల యజమాని, ఆర్ఓ అనుమతులు ఉండాలి.
- అభ్యర్థి ప్రచారానికి టోపీలు, మాస్కులు వగైరా ఇవ్వవచ్చును, కానీ చీరలు, దోవతులు, టీవీలు, సెల్‌ఫోన్లు వంటివి పంచరాదు. చీరలు, దోవతులు పంచితే లంచం కింద నేరం అవుతుంది.
- ప్రచారంలో మద్యం తయారీ, పంపిణీ నిషేదం. పోలింగ్ ముగింపునకు 48 గంటలు ముందుగా మద్యం దుకాణాలు మూసివేయాలి.
- పోలింగ్ ముగింపునకు ముందుగా ఒక గంట నుంచి 48 గంటల ముందుగా అన్ని రకాల ప్రచార కార్యక్రమాలు ఆపివేయాలి.
- సభలు, సమావేశాలు, ర్యాలీలు, పోలీస్/ఆర్ఓ అనుమతితోనే ఏర్పాటు చేసుకోవాలి,.
- పోలింగ్ రోజు ఓటర్ల రవాణా కోసం ఎలాంటి వాహనాలను ఉపయోగించరాదు.
- ఎన్నికల ఫలితాలపై సర్వేలు, ఎగ్జిట్ పోల్స్ వంటివి నిషేదించడమైంది.
- పోలింగ్ స్టేషన్లలోనికి అభ్యర్థికి, ఎలక్షన్ ఏజెంట్‌కు, పోలింగ్ ఏజెంట్లకు అనుమతి ఉంది. అయితే క్రమశిక్షణ లేకుండా ప్రవర్తించరాదు.
- ఓటు కోసం లంచం ఇవ్వడం, ప్రలోభ పెట్టడం, భయపెట్టడం చేయకూడదు.
- ఎన్నికల వ్యయం ఇసిఐ నిర్ణయించిన మొత్తం కంటే ఎక్కువ ఖర్చు చేయరాదు.
- ప్రభుత్వ సేవలను బలవంతంగా పొందరాదు.
- పోలింగ్ స్టేషన్స్‌లోనికి అక్రమంగా ప్రవేశించడం, ఇవిఎంలు ఇతర రికార్డులను తొలగించడం చేయరాదు.
- పోలింగ్ స్టేషన్‌లలోనికి ప్రవేశించి ఆక్రమించడం నేరం.
- ప్రభుత్వ అధికారుల సేవలను బలవంతంగా పొందరాదు.
- ఎన్నికల ప్రచారంలో ప్రజల మధ్య శుత్రుత్వం పెరిగేలా చేయరాదు.
- ఇతరుల సభలు, సమావేశాలకు భంగపరచరాదు.
- కరపత్రాలు, పోస్టర్లు మొదలైన వాటిపై నియంత్రణ ఉండాలి.
- రహస్య ఓటింగ్ పద్ధతికి భంగం కల్పించరాదు.
- ఎన్నికలకు సంబంధించి ఫాల్స్ స్టేట్‌మెంట్స్ ఇవ్వరాదు.
- సభలు, సమావేశాలు నిషేదిత ప్రాంతాలలో పెట్టరాదు. ర్యాలీలు ట్రాఫికల్‌కు ఇబ్బంది కరంగా ఉండరాదు.
- ప్రభుత్వ బంగళాలు, గెస్ట్ హౌస్‌లను ప్రచారాలకు ఉపయోగించరాదు.
- పెయిడ్ న్యూస్‌లకు అనుమతి లేదు.
- మోడల్ కోడ్ అమలులో ఉన్నప్పుడు తాత్కాలిక, శాశ్వత ఉద్యోగ నియామకాలు చేయరాదు.
- మంచి ప్రవర్తన గలవారిని కౌంటింగ్ ఏజెంట్లుగా నియమించాలి.
- పోలింగ్, కౌంటింగ్ రోజున రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ఎలక్షన్ ఏజెంట్లు, పోలింగ్ ఏజెంట్లు పోలింగ్ సిబ్బందికి సహకరించాలి.
- మోడల్ కోడ్ అమలులో ఉన్నప్పుడు పథకాలకు, భవనాలకు శంకుస్థాపనలు చేయరాదు.
- మోడల్ కోడ్ అమలులో ఉన్నప్పుడు ప్రభుత్వ కార్యక్రమాలకు, పథకాలకు, ప్రజా ప్రతినిధులు ఎవరూ ప్రభుత్వ గ్రాంట్స్ మంజూరు చేయరాదు. రుణమాఫీలు ప్రకటించరాదు.
- మోడల్ కోడ్ అమలులో ఉన్నప్పుడు ప్రజా ప్రతినిధులు అధికారులను సమీక్షలకు, సమావేశాలకు పిలువరాదు.
- పోలింగ్ రోజున ప్రజా ప్రతినిధులు ఎవరూ పోలింగ్ ఏజెంట్లుగా ఉండరాదు.



ఎన్నికల కోడ్ ఉన్నా ఈ పనులు చేయవచ్చు...

- ఇసిఐ అనుమతితో కరువు నివారణ పనులు చేపట్టవచ్చును.
- కరువు ప్రాంతాలకు ఆహారం, గడ్డి సరఫరా చేయవచ్చును.
- కోర్టు ఆర్డర్ గల ఉద్యోగ నియామకాలను చేపట్టవచ్చును.
- ఇసిఐ అనుమతితో మంచి నీటి సరఫరా చేయవచ్చును.
- ప్రజా ప్రతినిధులు తమ వాహనాలను ఇంటి నుంచి ఆఫీస్ వరకు వాడుకోవచ్చును.
- ఇసిఐ అనుమతితో కవి సమ్మేళనాలు, ముసాయిరాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు చేయవచ్చును.
- ఇండిపెండెన్స్ డే, రిపబ్లిక్ డే, మేడే, ప్రముఖుల పుట్టిన రోజు కార్యక్రమాలను చేయవచ్చును. అయితే రాజకీయ ప్రసంగాలు ఉండరాదు.
- ఖైదీల విడుదల, గిట్టుబాటుధరల నిర్ణయం ఇసిఐ అనుమతితో చేయవచ్చును.
- మోడల్ కోడ్ అమలుకు ముందుగా ఉన్న ప్రభుత్వ కార్యక్రమాలను కొనసాగించవచ్చును.
- వ్యక్తుల తీవ్ర అనారోగ్యానికి సంబంధించిన నిధులను విడుదల చేయవచ్చును.
- పబ్లిక్ మైదానాలను, సభలకు సమావేశాలకు ప్రభుత్వ అనుమతితో ఉపయోగించుకోవచ్చును. అయితే ఫస్ట్ ఈస్ ఫస్ట్ సూత్రం వర్తిస్తుంది. పోలీసు/ఆర్ఓ అనుమతి తీసుకొవచ్చును.
- ప్రత్యర్థి పార్టీ విధి విధానాలను విమర్శించుకోవచ్చును.
- శాంతియుతమైన ప్రజా జీవితానికి భంగం కలుగకుండా ప్రచారం చేసుకోవచ్చును.
- ప్రచారానికి వాహనాలు, లౌడ్ స్పీకర్లు వాడటంపై పరిమితి లేదు. ప్రతి అంశానికి అనుమతి ఉండాలి.
- సభలు, సమావేశాలను భంగం పరిచే వ్యక్తులపై చర్యలకు పోలీసు సహాయం కోరవచ్చును.
- క్రమశిక్షణతో ఉండి, నిషేదిత ప్రాంతాలలో పోకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఊరేగింపులు, ర్యాలీలు చేయవచ్చును.
- ఎన్నికలు స్వేచ్ఛగా జరగడానికి అధికారులకు సహకరించాలి.
- కార్యకర్తలకు గుర్తింపు కార్డులు ఇవ్వవచ్చును.
- పోలింగ్ రోజున క్రమశిక్షణతో ఉండి ఇసిఐ ఆర్డర్స్‌ను పాటించాలి.
- పోలింగ్ రోజున, కౌంటింగ్ ఏజెంట్ల నియామకానికి ముందుగా అనుమతులు తీసుకోవచ్చును.

కాంగ్రెస్‌లో 50 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి - కడప : కాంగ్రెస్ పార్టీలో టిడిపికి చెందిన 50 కుటుంబాలు చేరాయి. కడప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అఫ్జల్‌ఖాన్ గురువారం కడప నగరంలోని రెండవ డివిజన్ తిలక్ నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తిలక్ నగర్ వాసి మోహన్ ఆధ్వర్యంలో టిడిపి కి చెందిన 50 కుటుంబాలు అఫ్జల్ ఖాన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కొండగా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యం అన్నారు.

మంచి చేసిన వారిని గెలిపించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్ : మంచి చేసిన వారిని గెలిపించాలని కడప ఎంపీ అభ్యర్థి వైఎస్.అవినాష్‌రెడ్డి, కడప ఎమ్మెల్యే ఎస్.బి. అంజాద్‌బాషా పేర్కొన్నారు. గురువారం కడప నియోజకవర్గంలోని 13వ డివిజన్ ఆర్‌టిసి బస్టాండ్ ఎదురుగా పటేల్ రోడ్డు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల సమయంలో మనం వేసే ఓటు ఒక నమ్మకాన్ని, ధైర్యాన్ని ఇవ్వాలి, భరోసా కల్పించేలా ఉండాలని తెలిపారు. అలాంటి భరోసా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోనే ప్రజలకు కలిగిందని చెప్పారు. వైసిపి ప్రభుత్వం అమలుచేసిన నవరత్న పథకాలతో ప్రతీ ఇంటా వెలుగులు నింపారని పేర్కొన్నారు. అమ్మఒడి, జగనన్న విద్యాకానుకలు, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, జగనన్న గోరుముద్ద, నాడు-నేడు వంటి పథకాలతో పేదకుటుంబాల చదువుకు భరోసా కలిగిందని తెలిపారు. వైఎస్ఆర్ రైతు భరోసా కింద రైతన్నలకు ఏటా పెట్టుబడి సాయం ఠంచన్‌గా అందుతోందని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, రాష్ట్ర చైర్మన్లు, డైరెక్టర్లు, నాయకులు, మండల అధ్యక్షులు, జిల్లా, నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

మహానందిపల్లెలో వైసిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కలసపాడు : మండలంలోని మహానందిపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ దేవసాని శ్రీనివాసన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ డి.సి గోవిందరెడ్డి గురువారం మండల నాయకులతో కలసి సంక్షేమ కరపత్రాలు తీసుకొని ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. గడచిన ఐదేళ్లల్లో ప్రభుత్వంచేసిన సంక్షేమ పథకాలన్నింటిని ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తిరిగి జగనన్నను ముఖ్యమంత్రిగా చేయాలని, బద్వేల్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధాను, కడప ఎంపీ అభ్యర్థి అవినాష్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల వైసిపి ఇన్‌ఛార్జి అంకన గురివిరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, వైసిపి కన్వీనర్ సగిలి సుదర్శన్ జెసిఎ మండల కన్వీనర్ చిత్త రాజశేఖర్ రెడ్డి, మండలా ధ్యక్షుడు నారాయణ, రాజుపాలెం సర్పంచ్ సుధా రామకృష్ణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి

వైసిపిలో 50 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి - ఖాజీపేట

ఎన్నికలకు సమయం దగ్గరపడే కొద్దీ టిడిపి, వైసిపిలోకి చేరికలు ముమ్మరంగా జరుగుతున్నాయి. గురువారం మండల పరిధిలోని నాగసానిపల్లె పంచాయతీ జయరాంపేట గ్రామానికి చెందిన పలు కుటుంబాల టిడిపి వారు వైసిపిలో చేరారు. ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో చేరారు. పెరుగు ఎల్లయ్య, దాడిబోయిన శ్రీకాంత్, బాలరాజు అనుచర వర్గానికి చెందిన దాదాపు 50 కుటుంబాలు చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రఘురామిరెడ్డి వారికి పార్టీ కండువా వేసి వారిని సాదరంగా ఆహ్వానించారు. రాబోయేది కూడా వైసిపి ప్రభుత్వమే అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎపిఐఐసి డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, ఎంపిపి అబూబకర్ సిద్దిక్, అగ్రహారం సహకారం సంఘం అధ్యక్షులు రాఘవరెడ్డి, మండలం పార్టీ నాయకులు ఇరగంరెడ్డి నాగేశ్వర్‌రెడ్డి, మైదుకూరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీమన్నారాయణ రెడ్డి, సర్పంచ్ నక్క సుధాకర్, సచివాలయం కన్వీనర్ సుధ పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారితో రాచమల్లు

టిడిపి నుండి వైసిపిలోకి ..

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని 8వ వార్డుకు చెందిన దాదాపు 100 కుటుంబాలు గురువారం ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి సమక్షంలో టిడిపి నుండి వైసిపి తీర్థం పుచ్చుకున్నాయి. పాతగుంట్ల మధు వారి కుటుంబ సభ్యులు, అనుచరులు వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న పేదప్రజలకు అందించిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులయ్యామన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో రాచమల్లు అందిస్తున్న అభివృద్ధికి, ఎమ్మెల్యే మంచి వ్యక్తిత్వాన్ని ఇష్టపడి చేరామన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్ పాలనలో కేవలం పేదరికమే ప్రామాణికంగా తీసుకొని సంక్షేమ పథకాలు అందించామన్నారు. ఇందులో పార్టీ, ప్రాంతం, కులం, మతం చూడలేదన్నారు. అందరి సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించారన్నారు.

పలువురు టిడిపిలోకి..

మైదుకూరు : మైదుకూరు టిడిపి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో పలువురు వైసిపి నాయకులు టిడిపిలో చేరారు. గురువారం ఉదయం మండల పరిధిలోని గంగాయపల్లెకు చెందిన చిలమల వెంకట సుబ్బయ్య, వెంకటరమణ, ఎర్రిబోయిన నడిపి చిన్నరాయుడు, చెన్నకృష్ణ చేరారు. నంద్యాలం పేట పంచాయతీ వరదాయపల్లెకు చెందిన అంబారం సుబ్బిరెడ్డి, ముడమాల సూర్యనారాయణరెడ్డి, కూడా శ్రీను టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో టిడిపి గెలిచేందుకు కృషి చేయాలని కోరారు.

పార్టీలో చేర్చుకుంటున్న పుట్టా సుధాకర్ యాదవ్

ఘర్షణలకు పాల్పడితే కేసులు

నందలూరు : సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహక రించాలని ఎస్ఐ అబ్దుల్ జహీర్ పేర్కొన్నారు. ఎస్పి కృష్ణారావు, రాజంపేట డిఎస్పి చైతన్య ఆదేశాల మేరకు రానున్న ఎన్నికల దృష్టిలో ఉంచుకొని ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి టంగుటూరు, గట్టుమీదపల్లి, ఎంఎం పురం, టివి పురం గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయడానికి అందరూ పోలీసులకు సహకరించాలని తెలియజేశారు. గ్రామంలో ఎటువంటి ఘర్షణలు జరిగిన కేసు నమోదు చేయడంతో పాటు అరెస్టు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు.

బండలాగుడు పోటీలో పాల్గొన్న ఎడ్లు

బండలాగుడు పోటీలకు విశేష స్పందన

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండలంలోని అంకాలమ్మ గూడూరులో వెలసిన శ్రీ అంకాలమ్మ అమ్మవారి తిరుణాల అంగరంగ వైభవంగా సాగింది. గురువారం మూడవ వారపు తిరుణాల సందర్భంగా అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం సిరిబండి మహోత్సవం, కుంకుమ బండి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అమ్మవారిని గ్రామోత్సవం నిర్వహించారు. తిరుణాల సందర్భంగా నిర్వహించిన బండలాగుడు పోటీలకు విశేష స్పందన లభించింది. ఉదయం నుంచి బండలాగుడు పోటీలను నిర్వహించారు. గెలుపొందిన ఎడ్ల యజమానులకు మొదటి బహుమతిగా రూ.లక్ష ఇరవై వేలు, రెండవ బహుమతిగా రూ.లక్ష, మూడో బహుమతిగా రూ.80 వేలుతోపాటు కన్సొలేషన్ బహుమతులను ¯ ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ అనిల్ కుమార్ ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

బాధితుడికి పరామర్శ

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరులో మంగళవారం జరిగిన సిఎం వైఎస్ జగన్ సభకు వెళ్లడనే కారణంతో ఖాదరపల్లెకు చెందిన యాపరాలపల్లె జాఫర్‌ను అదే గ్రామానికి చెందిన టిడిపి నాయకులు దాడి చేసి గాయపరిచారు. చాపాడు పోలీసులు అందించిన సమాచారం ప్రకారం.. యాపరాలపల్లె జాఫర్ మంగళవారం మైదుకూరులో జరిగిన సీఎం జగన్ సభకు హాజరయ్యాడు. ఇంటికి వచ్చిన తర్వాత సభ జరిగిన తీరును గ్రామంలో ఇతరులతో పంచుకుంటుండగా.. అదే గ్రామానికి చెందిన టిడిపి నాయకులు ఫక్రుద్దీన్, లాల్ బాషా, జాకీర్, నాగ దస్తగిరి రెడ్డి, హబీబుల్లా మెడపై కత్తి ఉంచి సభకు ఎందుకు వెళ్లావని బెదిరించారు. కాలిపై బలంగా కొట్టడంతో కాలు విరిగింది. బంధువులు చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేయించారు. బాధితుని ఫిర్యాదు మేరకు టిడిపి నాయకులు అయిదు మందిపై కేసు నమోదు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జాఫర్‌ను ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి, ఆయన కుమారుడు నాగిరెడ్డి పరామర్శించారు. మెరుగైన చికిత్స అందించి కాలికి శస్త్ర చికిత్స చేయాలని వైద్యులకు సూచించారు.

Format C-1

(For Candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment Dt 25.09.2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 /2011(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of candidate : **CHADIPIRALLA BHUPESH SUBBA RAMI REDDY** S/o C.NARAYANA REDDY, 37 years, resident of Door No. 1/16, Devagudi (V), Jammalamadugu (M),YSR Kadapa(Dt), A.P.

Name of Political Party : **TELUGUDESAM PARTY**

Name of Election : **HOUSE OF PARLAMENT - 2024**

Name of the Constituency : **21-KADAPA PARLIMENT CONSTITUENCY**

I, **CHADIPIRALLA BHUPESH SUBBARAMI REDDY**, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

S.No.	(A) Pending Criminal cases			
	Name of Court	Case No and Dated	Status of Case(s)	Section (s) of acts concerned and brief description of offence(s)
1	Junior first class Magistrate, Jammalamadugu	Cr.N0.371/ 2023 29.08.2023	Pending trail	147,148,324,506 r/w 149 IPC & Sec 3(1)(r)(s)of SC,ST(POA)Act Alleged in participation of unlawfulrioting, hurt by weapons, with criminal intimidation with intent to humiliate a member of SC or ST in a public place.

(B) Details about cases of conviction for criminal offences

S. No.	Name of Court& date(s) of Order(s)	Description of Offence(s)& Punishment imposed	Maximum Punishment Imposed
1	Nil	Nil	Nil

*In the case of election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency

CHADIPIRALLA BHUPESH SUBBARAMI REDDY

Format C-1

(For Candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment Dt 25.09.2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 /2011

(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of candidate : **SIVA NARAYANA REDDY CHADIPIRALLA**, S/o SIVA SHANKAR REDDY, 57 years, resident of Door No. 2/75, Devagudi (V), Jammalamadugu (M),YSR Kadapa(Dt), A.P.

Name of Political Party : **INDEPENDENT**

Name of Election : **Legislative Assembly Andrapradesh - 2024**

Name of the Constituency : **131 - JAMMALAMADUGU ASSEMBLY CONSTITUENCY**

I, **SIVA NARAYANA REDDY CHADIPIRALLA**, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

S.No.	(A) Pending Criminal cases			
	Name of Court	Case No and Dated	Status of Case(s)	Section (s) of acts concerned and brief description of offence(s)
1	Junior first class Magistrate, Jammalamadugu	Cr.N0.277/ 2018	Charged on 20-12-2019, CC No.476/ 2019	U/s 324,342 r/w 34 IPC Alleged in participation of rioting, causing Hurt by confining a person with common intention

(B) Details about cases of conviction for criminal offences

S. No.	Name of Court& date(s) of Order(s)	Description of Offence(s)& Punishment imposed	Maximum Punishment Imposed
1	Nil	Nil	Nil

*In the case of election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

SIVA NARAYANA REDDY CHADIPIRALLA

ఎన్.తులసిరెడ్డి

రాయలసీమ ద్రోహుల పార్టీలను ఓడించండి

ప్రజాశక్తి - వేంపల్లె

రాయలసీమ ద్రోహులైన బిజెపి, టిడిపి, వైసిపిని ఎన్నికల్లో ప్రజలు ఓడించాలని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి కోరారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మూడు పార్టీల పాలనలో రాయలసీమకు నవమోసాలు జరిగాయన్నారు. సంజీవని వంటి ప్రత్యేకహోదా అమలుకాలేదన్నారు. రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా అభివృద్ధి ప్యాకేజీ అమలు కాలేదన్నారు. కడప జిల్లాలో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు కాలేదని వివరించారు. దుగ్గరాజపట్నం కొత్త ఓడరేవు ఊసే లేకపోవడంతోపాటు శ్రీకాళహస్తి దగ్గర కాంగ్రెస్ పాలనలో ప్రారంభించిన మన్నవరం విద్యుత్ పరికరాల కర్మాగారం, మోడీ పాలనలో మూత పడిందని చెప్పారు.

పైడిపాలెం రిజర్వాయర్ నుంచి నీరు విడుదల

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండలంలోని పైడిపాలెం రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసినట్లు జికెఎల్ఐ డిఇఇ శ్రీనివాస్ తెలిపారు. గురువారం నుంచి హిమకుంట్ల కాలువకు వంద క్యూసెక్కులు, మల్లెల కాల్వకు 50 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామన్నారు. హిమకుంట్ల చెరువు నుంచి పులివెందుల బ్రాంచ్ కెనాల్(పిబిసి)కు లిఫ్ట్ ద్వారా నీటిని పంపింగ్ జరుగుతుందన్నారు. ప్రస్తుతం రిజర్వాయర్‌లో 4.20 టిఎంసి నీరు ఉందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీటిని విడుదల చేస్తామని ఆయన తెలిపారు.

5న ఎర్రగుంట్లకు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రాక

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

నియోజకవర్గంలోని ఎర్రగుంట్లలో జరిగే బహిరంగ సభకు కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హాజరవుతున్నారని ఎన్‌డిఎ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సి.ఆదిరానాయణరెడ్డి తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో రాజేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎస్ఆర్ఐటిలో ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్‌పై అవగాహన

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో గురు, శుక్రవారాల్లో నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్వేర్ సర్వీస్ కంపెనీస్ ఆధ్వర్యంలో ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ అనే అంశంపై రాయలసీమలోని మొట్ట మొదటిసారిగా అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని చెప్పడానికి గర్వంగా ఉందని ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల నాస్కంతో ఎంఒయు కుదుర్చుకోవడం గొప్ప విషయమన్నారు. తద్వారా విద్యార్థులు ఉద్యోగ సాధనలో ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఈ సదస్సులో సీనియర్ అసోసియేట్ ప్రవీణ్ మాట్లా డుతూ ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ ద్వారా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ రంగంలో ప్రపంచ కేంద్రంగా భారత దేశాన్ని ప్రోత్సహించడానికి మనం చేసే పనిలో ఆసక్తి కలిగించడానికి, మంచి కంపెనీలో ఉద్యో గాలు సాధించడానికి దోహదపడుతుందన్నారు. ఐసిటి అకాడమీ స్టేట్ హెడ్ దినకర్ రెడ్డి మాట్లా డుతూ నూతన సాంకేతిక నైపుణ్యాలతో కొత్త పద్ధతులను అన్వయించుకోవడానికి సదస్సు ఉప యోగపడుతుందన్నారు. చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకల్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ఎ.వెంకటేశ్వరరెడ్డి, హెచ్ఒడిలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎంఒయు తీసుకుంటున్న కళాశాల యాజమాన్యం

ఎన్నికల విధుల్లో పొరపాట్లకు తావివ్వొద్దు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ఎన్నికల విధుల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సజావుగా నిర్వహించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటేష్ సూచించారు. స్థానిక అహోబిలపురం ప్రభుత్వ పాఠశాలలో నియోజకవర్గానికి సంబంధించి పిఒలు, ఎపిఒలకు శిక్షణ తరగతులను నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇవిఎం యంత్రాలపై పోలింగ్ ఎలా నిర్వహించాలో తెలుసుకోవాలన్నారు. పోలింగ్ అయిన తర్వాత ఆ స్లిప్పులను జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. అనంతరం సిఆర్‌సి చేసిన తర్వాతే పోలింగ్ మొదలు పెట్టాలన్నారు. పోలింగ్ సమయంలో ఇవిఎంలు మొరా యిస్తే ఏం చేయాలో తెలుసుకోవాలన్నారు. ఇవిఎంలో ఓటు పడిన తర్వాత సమస్య ఏర్పడితే రెండో ఇవిఎం వినియోగించాలని సూచించారు. పోలింగ్ పూర్తయిన తర్వాత మొదటి ఇవిఎంతోపాటు రెండో ఇవిఎంను కూడా రిసెప్షన్ కేంద్రంలో అప్పగించాలన్నారు.

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్ఒ వెంకటేష్

అలవలపాడులో కవాతు నిర్వహిస్తున్న సాయుధ బలగాలు

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి

ప్రజాశక్తి - వేంపల్లె

ఈనెల 13న జరిగే ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలందరూ సహకరించాలని సిఐ చాంద్ బాషా కోరారు. గురువారం మండలంలోని అలవలపాడు గ్రామంలో ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్, పులివెందుల డిఎస్పీ వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు సిఐ సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. గొడవలు, అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ ప్రవీణ్ కుమార్, ఆర్ఎస్ఐ చంద్రశేఖర్, సాయుధ బలగాలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

చక్రాయపేట : ఈనెల 13న జరగబోవు సార్వత్రిక ఎన్నికల రోజు అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్‌కె వ్యాలీ సిఐ గోవింద్‌రెడ్డి హెచ్చరించారు. మండలంలోని కుమార్‌కాల్వ, సిద్ధారెడ్డిగారి పల్లెల్లో గురువారం పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్, పులివెందుల డిఎస్‌పి వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ వినోద్‌కుమార్, ఆర్‌కె వ్యాలీ ఎస్ఐ రంగారావు, వేముల ఎస్ఐ ధనుంజయులు, సిబ్బంది పాల్గొన్నారు.

సింహాద్రిపురం : పశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యమని పులివెందుల రూరల్ సిఐ బాల మద్దిలేటి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన సింహాద్రిపురంలో స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి బస్టాండ్ వరకు కేంద్ర, రాష్ట్ర పోలీసులచే కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల రోజు ప్రజల్లో ఎలాంటి భయాందోళన లేకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో ఓటు వేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ అనిల్‌కుమార్, కేంద్ర, రాష్ట్ర పోలీసులు పాల్గొన్నారు.

దువ్వూరు : ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు మైదుకూరు డిఎస్‌పి వెంకటేశులు, రూరల్ సిఐ శ్రీనాథ్‌రెడ్డి, దువ్వూరు ఎస్ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీస్, కేంద్ర బలగాలతో ఎర్రబల్లె, మాచనపల్లె, బయనపల్లె, పెద్ద జొన్నవరం, వెంకుపల్లె, గ్రామాల్లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏవైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తేవాలని ప్రజలకు సూచించారు. ప్రశాంత పోలింగ్ నిర్వహణకు పోలీసులు అన్ని ఏర్పాట్లు చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేంద్ర బలగాలు, రాష్ట్ర పోలీసులు పాల్గొన్నారు.

Format C-1
(For Candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25thSeptember, 2018,of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and Address of candidate : **ADI NARAYANA REDDY CHADIPIRALA** S/o C.SUBBARAMI REDDY, age 66 years, Door No.2/61-2B, Devagudi Village, Jammalamadugu Mandal, YSR Kadapa District, A.P.

Name of Political Party : **BHARATIYA JANATA PARTY**

Name of Election : **Legislative Assembly Andrapradesh - 2024**

Name of the Constituency : **131 - JAMMALAMADUGU ASSEMBLY CONSTITUENCY**

I, **ADI NARAYANA REDDY CHADIPIRALA,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

S.No. (A) Pending Criminal cases

S.No.	Name of Court	Case No & Dated	Status of Case(s)	Section (s) of acts concerned and brief description of offence(s)
1	Junior first class Magistrate, Jammalamadugu	Cr.N0.130/ 2020	Pending trail	143,144,147, 148, 323, 324, 307 r/w 149 & 188 IPC Alleged in participation of unlawful assembly, hurt, attempt murder with others & in disobedience to orders of public servants
2	Junior first class Magistrate, Mydukur	Cr.No. 239/ 2020	Pending trail	U/s 188 r/w 34 IPC Alleged in participation of Disobedience to duly promulgated public servant
3	Junior first class Magistrate Jammalamadugu	Cr.No. 92/ 2021	Pending trail	U/s 342, 506 r/w 34 IPC Alleged in participation of wrongfully confinement of a person
4	Junior first class Magistrate, Tullur	Cr.N0.65/ 2023	Pending trail	294,504,505(2),506 IPC Alleged in participation of annoyance of others obscene act in public place by making words

(B) Details about cases of conviction for criminal offences

S. No.	Name of Court& date(s) of Order(s)	Description of Offence(s)& Punishment imposed	Maximum Punishment Imposed
1	NIL	NIL	NIL

*In the case of election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

ADI NARAYANA REDDY CHADIPIRALA

Format C-1
(For Candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of candidate : **E V SURESH BABU alias E L V SURESH BABU,** D.No. 16/302, Nadimpalli, Proddatur.

Name of Political Party : **JAATHIA CHETHI VRUTHULA IKYA VEDIKA PARTY**

Name of Election : **LEGISLATIVE ASSEMBLY OF A.P. GENERAL ELECTION - 2024**

Name of Constituency : 132 - Proddatur Assembly Constituency

I, E V Suresh Babu alias E L V Suresh Babu, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

S.No. (A) Pending Criminal cases

S.No.	Name of Court	Case No and Dated	Status of Case(s)	Section (s) of acts concerned and brief description of offence(s)
1	2-IV Addl. District Judge, Tirupathi	FIR No. 29/ 2019, Women P.S. Tirupathi SC. Spl. 56/2021	Charge Sheet filed and consider-ation of charges	498A, 506, 3,4 DPA, 3(1) SC ST POA Act. Abused the complainant in the name of caste and lived her in the parent's house by demanding additional dowry.

(B) Details about cases of conviction for criminal offences

S. No.	Name of Court& date(s) of Order(s)	Description of Offence(s)& Punishment imposed	Maximum Punishment Imposed
1	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

E V SURESH BABU alias ELV SURESH BABU, S/o E.V.Nagaseshaiah
D.No. 16/302, Nadimpalli, Proddatur.

పర్యావరణంపై అవగాహన తెలిపే చిత్రాలను చూపుతున్న విద్యార్థులు

జీవుల మనుగడకు పర్యావరణమే ఆధారం

ప్రజాశక్తి-రాయచోటి

జీవుల మనగడుకు పర్యావరణమే ఆధారమని జెవివి సభ్యులు గోపాల్‌దాస్ రాజశేఖర్ పేర్కొన్నారు. గురువారం విజ్ఞాన హైస్కూల్లో నాలుగవ రోజు జనవిజ్ఞాన వేదిక సమ్మర్ క్యాంప్ నిరూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిమితమైన శిలాజ ఇంధనాల వాడకం వల్ల ఉదారమైన హరితవాయువుల వల్ల భూమి ఉష్ణోగ్రత, పారిశ్రామికీకరణ విప్లవానికి ముందు కంటే దాదాపు మూడు డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగిందిన్నారు. ధరిత్రి ఉష్ణతాపం జీవావరణ వ్యవస్థ మనుగడకే శాపంగా మారిందని అన్నారు. బాల్యం నుంచి పిల్లలకు పర్యావరణ అనుకూల వస్తువులను ఉపయోగించుకోవాలన్న భావనను కలగాలని ఉద్దేశంతో వేసవి శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వస్తువుల పునర్ వినియోగం, పునరుత్పత్తి లక్షణాలను పిల్లలకు అవగాహన కల్పించారు. కాగితంతో వివిధ రకాల వస్తువులను తయారు చేసి చూపించారు.డస్ట్ బిన్ ,పెన్ స్టాండ్ మొదలైన వస్తువులను ఒరిగామి కళ ద్వారా తయారు చేశారు.విజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగ పడుతాయని అన్నారు. కార్యక్రమంలో ఆంజనేయులు, బయారెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, శివారెడ్డి ,రెడ్డన్న ,ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. **మదనపల్లి:** బాలబాలికల మానసిక ఉల్లాసానికి, మనోవికాసానికి తోడ్పడే వేసవి శిబిరం ప్రతి సంవత్సరం లాగే మదనపల్లి విజయనగర్ కాలనీలో మొదలైంది. పిల్లల కోసం వివిధరకాలైన ఆటలు, కబడ్డీ, క్యారంబోర్డు, కొకో,పాటలు, కథలు, డ్రాయింగ్ ,డ్యాన్స్, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఐద్వా కన్వీనర్ భాగ్యమ్మ, జె.వి.వి జిల్లా గౌరవాధ్యక్షులు హరిశర్మ ఒక ప్రకటన లో కోరారు. జనవిజ్ఞాన వేదిక, ఐద్వాల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈకార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

చాపాడులో రాజకీయ కిడ్నాప్ కలకలం

ప్రజాశక్తి - చాపాడు

మండలంలోని ఖాదర్ పల్లి గ్రామంలో గురువారం వైసిపి మైనారిటీ నాయకుడు మహబూబ్ బాషా (బొలెరో బాషా)ను అదే గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కిడ్నాప్ చేసి దువ్వూరు మండలం నారాయణపల్లెలో ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో బలవంతంగా టిడిపి కండువా వేయించిన సంఘటన చోటు చేసుకుంది. కిడ్నాప్ చేసి జీపులో మూడు గంటలకు పైగా వివిధ ప్రాంతాల్లో తిప్పుతూ భౌతిక దాడికి పాల్పడిన సంఘటన నియోజకవర్గ వ్యాప్తంగా రాజకీయ కలకలం లేపింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, ఎమ్మెల్యే తనయుడు నాగిరెడ్డి పోలీస్‌స్టేషన్ చేరుకున్నారు. పోలీసులు అందించిన వివరాల ప్రకారం.. ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రిలో ఖాధర్‌పల్లె గ్రామానికి చెందిన జాఫర్ చికిత్స పొందుతుండగా పరామర్శించడానికి వెళ్లిన మహబూబ్ బాషాను అదే గ్రామానికి చెందిన టిడిపి నాయకులు ఫకృద్దీన్, లాల్ బాషా, జాకీర్, నాగ దస్తగిరి రెడ్డి, హబీబుల్లా, నాజిల్ జీపులో ఎక్కించుకుని కత్తులతో బెదిరించి టిడిపిలో చేరాలని బలవంతం చేశారు. అందుకు మహబూబ్ బాషా ససేమీరా అనడంతో భౌతికంగా దాడి చేసి దువ్వూరు మండలం నారాయణ పల్లెలో ఇంటింటి ప్రచారంలో ఉన్న పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో బలవంతంగా కండువా కప్పించారు. విషయం తెలుసుకున్న మహబుబ్ బాషా భార్య జాహిదా, కుమార్తె అప్సర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో మైదుకూరు డిఎస్‌పి వెంకటేశులు సిబ్బందిని అప్రమత్తం చేసి గాలింపు చర్యలు చేపట్టారు. ఫోన్ నెంబర్ సాయంతో ప్రొద్దుటూరులో ఉన్నట్టు గుర్తించారు. నిందితులు మహబూబ్ బాషాను వదిలేసి వెళ్లిపోయారు. అనంతరం చాపాడు పోలీస్‌స్టేషన్‌లో మహబూబ్ బాషా అతని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ మేరకు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తామని సూచించడంతో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, నాయకులు వెనుదిరి వెళ్లిపోయారు.

పకడ్బందీగా హోం ఓటింగ్

అన్నమయ్య జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్‌కిషోర్

అధికారులకు సూచనలు ఇస్తున్న అభిషిక్త్ కిషోర్

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలో హోం ఓటింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ సంబధిత అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పోలింగ్ నిర్వహనపై అర్‌ఒలు, నోడల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 3నుంచి హోం ఓటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ట్రంకు బాక్సులు, మెటీరియల్ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. హోమ్ ఓటింగ్‌లో ఓటర్ మాత్రమే ఓటు వేయాలని ఇతరులు ఎవరు చేయి పట్టుకొని ఓటు వేయించరాదని సూచించారు. హెూమ్ ఓటింగ్ కార్యక్రమానికి సంబంధించి వీడియోగ్రఫీ తప్పకుండా చేయించాలన్నారు. సెక్టార్ అధికారులు జిపిఎస్ ట్రాక్ ఉన్న వాహనాలను మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు, 85 సంవత్సరాలు నిండిన సీనియర్ సిటిజన్లకు ఇంటి వద్దనే ఓటు వేసే హక్కును ఎన్నికల కమిషన్ కల్పించిందని ఈ నేపథ్యంలో ఓటింగ్ ప్రక్రియను సజావుగా పూర్తిచేసేందుకు నియమించిన సిబ్బంది ఇసి నిబంధనలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ల పంపిణీ కార్యక్రమం పెండింగ్ లేకుండా చూడాలని, ఒక్కరికి కూడా పోస్టల్ బ్యాలెట్ అందలేదనే సమస్య రాకూడదని అన్నారు. ఎన్నికల కోడ్‌ను దృష్టిలో ఉంచుకొని సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ ఎంసిసి నిబంధనలు తప్పక పాటించాలని పేర్కొన్నారు. జిల్లాలో మాక్ పోల్ కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా అభ్యర్థుల సమక్షంలో నిర్వహించాలని చెప్పారు. మాక్ పోల్ నిర్వహించే సమయంలో ఇతరులను లోపలికి అనుమతించకూడదని, సిబ్బంది మొత్తం గుర్తింపు కార్డులు ధరించి మాక్ పోల్ కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. 13న జరిగే పోలింగ్‌కు ముందస్తు ఏర్పాట్లు జాగ్రత్తగా చేసుకోవాలని పోలింగ్ సమయంలో సిబ్బంది ఎటువంటి ఒత్తిడిలకు గురికాకుండా ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ సాగేందుకు అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో డిఆర్ఒ సత్య నారాయణ, ఆర్‌డిఒలు, ఎన్నికల నిర్వహణ అధికారులు పాల్గొన్నారు.

ఇండియా వేదిక సభ్యులను గెలిపించాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు జి.ఈశ్వరయ్య

మేనిఫెస్టో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఈశ్వరయ్య

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

బిజెపి కూటమితో ప్రత్యక్షంగా, పరోక్షంగా జతకడుతున్న పార్టీలను ఓడించి ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు గజ్జల ఈశ్వరయ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాల యంలో ఎన్నికల మేనిఫెస్టోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, నిరుద్యోగులు, రైతులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు నిత్యం ఎదు ర్కొంటున్నటువంటి సమస్యల పరిష్కారమే ధ్యేయ మని అన్నారు. ఈనెల 13న జరుగనున్న సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయని, ఎత్తుకు పైఎత్తులు, ఒకరిని మించి ఇంకొకరు ప్రజలకు వాగ్దానాలు గుప్పిస్తున్నారని అన్నారు. కేంద్రంలో పదేళ్లుగా పాలన చేస్తున్న బిజెపి కరుడుగట్టిన కమ్యూనల్, కార్పొరేట్‌లకు మాత్రమే గుమస్తాగిరి చేస్తూ అవినీతి, నేరపూరిత పాలనలో దేశ ఆర్థిక ప్రగతి దీనస్థితికి చేరిందని తెలిపారు. ప్రజల సంపదలైన ప్రభుత్వ రంగ పరిశ్రమలు, సహజ వనరులైన ఆయిల్, గ్యాస్, బొగ్గు, స్టీల్, పోర్టులు, విమానాశ్రయాలు, రైల్వేలు, ఇస్రో లాంటి సంస్థలు కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తున్నారని అన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, రోడ్లు, రైల్వేలు, విమానాశ్రయాలు, పరిశ్రమలు, కారిడార్లు తదితర అభివృద్ధి నిర్మాణాలలో భూములు కోల్పోయిన రైతాంగానికి 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూములకు పరిహారం, పునరావాసం, పునర్నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో జగన్, చంద్ర బాబు, పవన్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, ఇండియా వేదిక ద్వారా పోటీ చేస్తున్నామని, వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్య క్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వెంకటసుబ్బయ్య, జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు, జిల్లా సహాయ కార్యదర్శి మహే ష్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎమ్మెస్ రాయుడు, పట్టణ కార్యదర్శి సికిందర్, నాయకులు నాగేశ్వరరావు, నిజాముద్దీన్ పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్, పోస్టల్ ఓటింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు పీలేరు నియోజక వర్గం ఎన్నికల అధికారి, జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్ గురువారం ప్రకటించారు. ఈనెల 5 నుంచి 7వ తేదీ వరకు ఈ పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాలను నిర్వహించనున్నట్లు తెలిసిపారు. 5, 6 తేదీల్లో అత్యవసర సర్వీసుల్లో పనిచేసే ఉద్యోగులు, పోలీసులకు, మే 6న ఎన్నికల విధుల్లో పాల్గొనే పిఒ, ఎపిఒలు, బిఎల్ఒలు, సెక్టార్ అధికారులు, ఇతర ఎన్నికల సిబ్బందికి, మే 7న ఒపిఒలు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు.

విద్యా హక్కు చట్టం నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-పీలేరు

విద్యాహక్కు చట్టం నిబంధనల ప్రకారం 1వ తరగతిలో ఉచిత అడ్మిషన్స్ పొందిన 57 మంది విద్యార్థులను ప్రయివేట్ విద్యాసంస్థల్లో చేర్చుకోవాలని పీలేరు ఎంఇఒలు వై.లోకేశ్వర్‌రెడ్డి, బి.పద్మావతి విద్యాసంస్థల నిర్వాహకులను ఆదేశించారు. గురువారం స్థానిక ఎంఇఒ కార్యాలయంలో మండల పరిధిలోని ప్రయివేట్, అన్‌ఎయిడెడ్ విద్యాసంస్థల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత అడ్మిషన్లు పొందిన విద్యార్థుల నుంచి ఎలాంటి ఫీజులు డిమాండ్ చేయకుండా చేర్చుకోవాలని సూచించారు. ఈ వేసవి సెలవుల్లో పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు సమ్మర్ కోచింగ్, ప్రత్యేక తరగతుల పేర్లతో తరగతులు నిర్వహించవద్దని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను విద్యాసంస్థల్లో చేర్చే ముందు ఆ పాఠశాలకు వాస్తవ గుర్తింపు ఉందా, లేదా అన్నది గుర్తించి అడ్మిషన్లు పొందాలని తెలిపారు.

మాట్లాడుతున్న ఎంఇఒ లోకేశ్వరరెడ్డి

బాలింతను పరామర్శిస్తున్న రియాజ్‌బేగ్

వడగాలులపై అవగాహన కల్పించాలి

-డిపిఎంఒ డాక్టర్ రియాజ్ బేగ్

ప్రజాశక్తి-కలకడ

ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లలో సిహెచ్‌ఒలు వడదెబ్బ, వడగాలులపై అవగాహన కల్పించాలని డిపిఎంఒ డాక్టర్ రియాజ్ బేగ్ సిబ్బందిని ఆదేశించారు. గురువారం డిపిఎంఒ డాక్టర్ రియాజ్ బేగ్, డిఎన్ఎంఒ డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డితో కలసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిహెచ్‌సిలో కాన్పులు అయిన మహిళను పరామర్శించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పులు సురక్షితమని ఆరోగ్య ఆసరా పథకం పరిధిలో ఐదు వేల రూపాయలు వారి ఖాతాలో జమ చేస్తారని తెలిపారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఒఆర్ఎస్ ప్యాకెట్స్ తగినన్ని అందు బాటులో ఉంచుకొని పంపిణీ చేయాలని సూచించారు. ప్రతి సచివాలయంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, పిహెచ్‌సిలలో ఒఆర్ఎస్ కార్నర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రజలకు వడదెబ్బపై అవగాహన కల్పించాలని సూచించారు. డిఎస్ ఎంఒ విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ స్పర్శ లేని మచ్చలు ఉన్న అనుమానితులు ఉంటే నిర్ధారించి కుష్టు అని తేలితే ఉచితంగా చికిత్స ప్రారంభించాలని సిబ్బందికి తెలి పారు. కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ మల్లికార్జున, డాక్టర్ మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు రక్షణ కల్పించే జడ్జికే రక్షణ కరువు

- దళిత సంఘాల నేతల హెచ్చరిక

ప్రజాశక్తి-మదనపల్లి

జడ్జి రామకృష్ణ కుటుంబం జోలికొస్తే సహించబోమంటూ దళిత సంఘాల నేతలు హెచ్చరించారు. బి.కొత్తకోటకు చెందిన దళిత జడ్జి రామకృష్ణ కుటుంబంపై ఇటీవల గుర్తుతెలియని వ్యక్తులు దాడికి పాల్పడి, వాహన అద్దాలను ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. అయితే ఘటనపై పోలీసులు కేసు నమోదు చేయకపోగా.. కుటుంబ గొడవగా చిత్రీకరించారని అన్నారు. జడ్జి రామకృష్ణ గురువారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. జడ్జికి దళిత సంఘాల నేతలు మద్దతిచ్చారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నేతలు మాట్లాడుతూ పెద్దిరెడ్డి కుటుంబం కొంతకాలంగా జడ్జి రామకృష్ణ కుటుంబంపై కక్ష కట్టిందన్నారు. వరుస దాడులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా మంత్రి పెదిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన సోదరుడు తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిలు జడ్జి కుటుంబంపై కక్షకట్టి, దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అర్ధరాత్రిలో జడ్జి ఇంటికెళ్లి, చంపుతామని బెదిరించడమే కాకుండా కారు అద్దాలను ధ్వంసం చేసి భయభ్రాంతులకు గురి చేశారన్నారు. ఘటనపై పోలీసులకు సమాచార మందిస్తే.. వారు నిర్లక్ష్యంగా, వ్యవహరించారని అన్నారు. అనంతరం జడ్జి రామకృష్ణ మాట్లాడుతూ పెద్దిరెడ్డి కుటుంబానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. వారి బెదిరింపులకు భయపడేదేలేదని, తన కుటుంబానికి దళిత సంఘాలు అండగా ఉన్నాయని, ఎవరూ ఏమి చేయలేరంటూ జడ్జి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.